అమృతాంజనము
అన్ని నొప్పులకు
50 సంవత్సరములుగా పేరొందినది
AMRUTANJAN

ఆంధ్రపత్రిక

THE LITTLE
LIFCO DICTIONARY
(ENGLISH - ENGLISH - TELUGU)
1955 డిసెంబరులో ప్రచురింపబడినది
630 పేజీలు; అద్భుత కూర్పు.
Price: Rs. 3-8-0. By Post: Rs. 4-11-0.
THE LITTLE FLOWER CO., MADRAS-17 or M. DAMODARAM & CO., APPAH BLDGS., or MADRAS-1 or HIGGINBOTHAMS' Rly. STALLS or H. O. & BRANCHES OF VENKATRAMA & CO.

300576

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 146 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 27-8-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిపదవికోసం భిన్న వర్గాల తీవ్రప్రయత్నాలు

మంత్రి పదవులు వదులుకొని వ్యవహరించాలని శ్రీ కళా వెంకటరావు శ్రీ సంజీవరెడ్డి సంకల్పం

ఆంధ్రప్రాంత ముఠాలతో కలసి పనిచేయవద్దని శ్రీ రంగారెడ్డి సలహా

కర్నూలు, ఆగస్టు 27 : నూతన రాష్ట్రాలు నవంబరు 1 న ఏర్పడాలని పార్లమెంటు నిర్ణయించింది. ఆ తేదీకి ఒక వారం రోజులు ముందుగా ఆయారాష్ట్రాల మంత్రివర్గాల నిర్మాణానికి సంబంధించిన తతంగం పూర్తి కావలసివుంటుంది. అంటే అక్టోబరు ఆఖరు వారంలో నూతన రాష్ట్రాల శాసన సభల కాంగ్రెసు పక్షాలు సమావేశమై నాయకులను ఎన్నుకోవలసివుంటుంది. సరిగ్గా రెండునెలల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పక్ష నాయకుని ఎన్నిక జరుగవలసివుంది. అందుకు ఆంధ్రరాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పక్షంలోని ప్రముఖులు కొందరు దాదాపు నెలరోజులున్నించి కృషి చేస్తున్నారు. ఇప్పుడా కృషి తీవ్రంగా సాగుతున్నది.

ఈ కృషి అనేకరకాలుగా, బహుముఖంగా జరుగుతూవుంది. ప్రస్తుతపు ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్ పక్షంలో ఎవరికి అధికసంఖ్యాబలం వుంటే ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ పక్షనాయకుడుగా వారు ఎన్నికవుతారని అందరూ అనుకుంటున్నారు. తెలంగాణా కాంగ్రెస్ పక్షంలో రెండు వర్గాలున్నట్లే, ఆంధ్ర కాంగ్రెస్ పక్షంలోనూ రెండు వర్గాలున్నవని దాదాపు అందరూ అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పక్షం ఏర్పడిన తరువాత ఈ నాలుగు వర్గాలు రెండు వర్గాలుగా పునర్వ్యవస్థీకరణ జరుగవచ్చుననే ఆశ, విశ్వాసాలతో ఆంధ్ర నాయకులు, కాంగ్రెస్‌పక్ష నాయకుని ఎన్నికకు సన్నాహమవుతున్నారు.

ఆంధ్రలోనికి రెండు వర్గాలలో ఒక [redacted] రెండు వర్గాలలో [redacted] తిప్పని పరిస్థితులు. తెలంగాణాలోని ఏ వర్గంలో కలవడమో అన్నది ఆంధ్రలోని రెండు వర్గాలకు సమస్య అయింది. హైదరాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారి వర్గం అంతిమంగా ఇంతవరకూ వెళ్లడి కావడంవల్ల ఆంధ్రలోని రెండువర్గాలు శ్రీ రంగారెడ్డి వర్గం వైపుకి కృషి చేయవలసి వచ్చింది. శ్రీ రంగారెడ్డి బృందం ఆంధ్రలోని రెండువర్గాలతోనూ "అంతరంగికంగా సంప్రతింపులు" జరుపుతూ "మీ కాంగ్రెస్ పక్షంలో ఎవరికి ఎక్కువ బలంవుందో ముందు తేల్చుకోండి. మీరు గెల్చే అవకాశం వుంటే మేమంతా మీతోనే వుంటాం" అని ఇద్దరికీ చెప్పుతున్నారు. శ్రీ రంగారెడ్డి బృందం బలాన్ని పొందడానికి ఆంధ్రలోని రెండు వర్గాలవారు తమ తమ బలాన్ని శ్రీ రంగారెడ్డిగారికి విశదపరచ వలసిన అవసరం ఏర్పడింది.

అందువల్లనా రెండు వర్గాలవారూ తమ తమ ఆసియాయుల సంతకాలను సేకరించడానికి ప్రారంభించారు. మొదట కొంత ఉత్సాహంగానే సాగినా ఎందుకో అల్లనో ఆశే ఉత్సాహంతో అసాంతం సాగలేదు. ఈలోగా ప్రస్తుత హైదరాబాద్ ముఖ్యమంత్రి ఈ 'గొడవంతా' అధిష్ఠానవర్గానికి వివరించేసి ఈ సంతకాల వ్యవహారం ముదిరితే నూతన రాష్ట్రం వర్గాల పాలైపోతుందని, ఆ ప్రమాదాన్ని నివారించడానికి అధిష్ఠాన వర్గమే ఆంధ్రనాయకుల వంద్దే మీ పనే వదిలి రాజీ చేయాలని సూచించారు. దాంతో సంతకాల సేకరణ కార్యక్రమానికి అంతరాయం ఏర్పడింది. కాని తిరిగి రెండు మూడు రోజులుగా మళ్ళీ సంతకాల సేకరణ ప్రారంభమైంది. ఒకవంద వారు అప్పటికే 72 మంది సంతకాలను సంపాదించారని అంటున్నారు. అంతేకు మించే వున్నవని ఈ వర్గ ప్రముఖులు కొందరు చెప్పుతున్నారు. ఈ వర్గంవారు ఈవిధంగా స్వేచ్ఛగా కాగితాలని ఎన్నిక, మంత్రిత్వ విభాగాలను గురించి సంతకాలు తీసుకుంటుంటే మిగతా వారు ఆపని చేయకుండా వుంటుందని. అందుకు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అవసరం గనుక మంత్రిపదవులనుంచి వైదొలగవలసినదని, అందుకు అంగీకరించమని శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కళా వెంకటరావుగారు ముఖ్యమంత్రిని కోరినట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రస్తుత మంత్రివర్గంలోని మంత్రులు వదులుకొనేటట్లు ఈ సంతకాల సేకరణ సాగితే, వారు మంత్రి పదవులకు రాజీనామా చేయవలసి వస్తుందని, ఆ ప్రమాదాన్ని నివారించడానికి అధిష్ఠాన వర్గమే ఆంధ్రనాయకుల వంద్దే మీ పనే వదిలి రాజీ చేయాలని సూచించారు. దాంతో సంతకాల సేకరణ కార్యక్రమానికి అంతరాయం ఏర్పడింది. కాని తిరిగి రెండు మూడు రోజులుగా మళ్ళీ సంతకాల సేకరణ ప్రారంభమైంది. ఒకవంద వారు అప్పటికే 72 మంది సంతకాలను సంపాదించారని అంటున్నారు. అంతకు మించే వున్నవని ఈ వర్గ ప్రముఖులు కొందరు చెప్పుతున్నారు. ఈ విధంగా ఈవిధంగా స్వేచ్ఛగా కాగితాలని ఎన్నిక, మంత్రిత్వ విభాగాలను గురించి సంతకాలు తీసుక

హైదరాబాద్ పిలువు నమునరించి రాత: కవిరాజ్ నందిన ఉద్గాదత్త శర్మ, వైద్య శాబద్యుడు ప్రముఖ ప్రఖ్యాతి "నవరత్నకల్ప" కవి పెట్టిన వారు హైదరాబాదుకు విప్పేవెదరు.

హైదరాబాదు
ప్రతి నెలా29 తేదీ, రాక్ మహాలీ హోటల్, కింగ్ కోఠీరోడ్. ఫోన్: 5591.

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన సలహా పొందుడు. వేళలతప్పకుండుటకునువిమానంలో వెళ్లదురు.

"నవరత్న కల్ప" వాడండి.

సర్వాలు, మాటిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగలరాళ్లు కలవినిది.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, పోదకాలు, భగందరము, పొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం దీర్ఘవ్యాధులు మూత్రవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది.

ఉచిత లిటరేచర్ కు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY
Jullundur City. (India)
Grams: "Navratna

అమరజ్యోతి
శ్రీపాట్లశ్రీరాములుగారి
త్రిపర్ణ చిత్రము
20"×14" పెద్ద సైజు
ఈ ఫోటో ఆంధ్ర గవర్నమెంటు వారిచే పెరెక్టు చేయబడి ఆంధ్ర అసెంబ్లీ హాలులో అలంకరించబడినది. శ్రీరాములవారి సహజ స్వరూపమును కండ్లకు కట్టినట్లుగా శిల్పసౌందర్యభౌమ వెంకటాచారిగారిచే వ్రాయబడినత్రిపర్ణ చిత్రమునుండి తీయబడిన కాపీలివి.
పూలులందు, ఇండ్లయందు, ఆఫీసులందు, శైక్షణిలందు, స్కూళ్లియందు అలంకరించుటకుచాలా చక్కనిపటమిది.
ఒక పటము 1/- మాత్రమే.
4 పటములకంటే పోస్టేజి 0-14-0 అదనం కాపీలు అంతకు ఎక్కువ ఆర్డరు యిచ్చువారికి పోస్టేజి వుచితం.
కాళ్ళకాపీలు మాత్రము కలవు. గాన త్వరగా తమ తమకు అడ్రసుకు వ్రాయండి.
Manager, NEO GORDON PRESS, 269-270, High Road, Triplicane, MADRAS-5.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ ఎగ్రికల్చర్
టెండరు నోటీసు
నెం. 55916/56/B8

1956-57 సం॥ లో మద్రాసు పోర్టులో కారకప్రభుత్వముచే దిగుమతి చేయబడు ఫెర్టిలైజర్సు, డస్టింగ్ పౌడర్సు క్లియరెన్సుచేయు కంట్రాక్టరును [illegible] కు జారీచేసిన రీజనల్ డైరెక్టర్ [illegible] వరకూ జారీచేసిన టెండర్లు [illegible] టెండరులను ఈ టెండరు [illegible] రిధరెన్సు తెలియపరచు మూ [illegible] డైరెక్టరు (ప్రజ్) మద్రాసు వారికి 7-9-56 తేదీ మధ్యాహ్నము 1 గంటకు గాని అంతకుముందుగా గాని చేరునట్లుగా పంపవలెను. టెండరు ఫారములకు 1 కి 2 రూ॥ చొ॥ రొక్కం రూపేణ చెల్లించి 20 లక్షల ఎక్సిమ్యూ మైలుపూరు, మద్రాసు - 4 వారివద్ద నుండి పొందవచ్చును. టెండరు ఫారము మార్చబడదు. డబ్బు వాపసు చేయబడదు.

ఆంధ్ర ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
కన్‌స్ట్రక్షన్ సర్కిల్, బళ్లారి.
కడపనుండి నెల్లూరుకు 132 కె. వి. మార్గమును నిర్మించుట.
టెండరు నోటీసు - స్పెసిఫికేషన్ నంబరు. కన్‌స్ట్రక్షన్ బళ్లారి. 2.
గుంతకల్లులోని డిపార్టుమెంటల్ వర్కుషాపులనుండి 132 కె. వి. స్ట్రక్చరు వస్తువులను కడప, బద్వేలు, నెల్లూరులకు రవాణా చేయుటకు ఈ క్రింద సంతకము చేసిన వారి చే 10-9-56 వ తేదీ సాయంకాలం 3 గంటల వరకు సీలుచేసిన టెండరులు అందుకొనబడును.
చీఫ్ అక్కౌంటెంట్, సూపరింటెండింగ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ బళ్లారి వారిపేర మునియారుద్వారా సెట్ 1 కి అమ్మకం పన్నుతోసహా రు 3-1-0 చెల్లించి వివరములకు, పెద్యాళి కాపీలను సూపరింటెండింగు ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ కన్‌టోన్‌మెంట్, బళ్లారి వారివద్ద నుండి పొందవచ్చును.
టెండరు కాదలచే టెండరుదారులు తుదితేదీలో 10-9-56 సా॥ 3.30 గం॥ లకు టెండరు తెరవబడును.
(సం) జ. తిమ్మయ్య,
సూపరింటెండింగు ఇంజనీరు,
కన్‌స్ట్రక్షన్, కన్‌టోన్‌మెంటు, బళ్లారి.


ALARM TIME PIECE
NEW IMPORT
GERMAN MAKE
GTD. 5 YEARS
FANCY DIAL
Rs. 12/- SUPERIOR 14/-
1 in 15/- SUPERIOR 16/-
INDIA WATCH Co.
No. 6724. CALCUTTA-7

ఐ.ఎల్.టి.డి. కార్మిక సంఘం

అనపర్తిశాఖ అయిదవ వార్షిక మహాసభ

రాజమండ్రి, ఆగస్టు 23 : యునైటెడ్ ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘం అనపర్తిశాఖ ఐదవ వార్షిక మహాసభ యిటీవల అనపర్తిలో పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహం అధ్యక్షతన జరిగింది.

శ్రీ జి. ఎల్. బాలాజీదాస్ మహాసభి ప్రారంభిస్తూ ఆంధ్రలో పొగాకు పనివారలకు సీజనల్ పనివారలనే పేరుతో ప్రభుత్వ కార్మిక చట్టాలు వర్తించడంలేదని పొగాకు పనివారల నిర్వాణ లేదని, ప్రభుత్వం ఈ కార్మికుల సాధకబాధకాలు గమనించి తగు రక్షణలు కల్పించడంతోబాటు, గుంటూరు ఉభయగోదావరి జిల్లాలలో సిగరెట్ ఫ్యాక్టరీలను, స్టాపించాలని పొగాకు కార్మికులకు వృత్తి కల్పించాలని కోరారు.

అధ్యక్షులు శ్రీ వరసింహం కేంద్ర ప్రభుత్వం కార్మికుల సహకారార్థం కొన్ని బిల్లులు తెచ్చినా చాలా విషయాలలో వెనుకాడుతున్నదని, కార్మికులు ఆందోళనద్వారానే తమకు క్షేమకరమైన చట్టాలను సాధించుకోగలుగుతారని అన్నారు.

తరువాతి రూపు తీర్మానాలు పథలో ఆమోదించారు. ప్రస్తుతం యిస్తున్న బోనసుగిస్ పద్ధతి మార్చి జీతాలకు మామూలు వేతనం బోనసుగా యివ్వాలి. సీజనల్ కార్మికులందరికీ ప్రావిడెంట్ ఫండ్ వర్తింపజేయాలి; ఉద్యోగవిరమణ వయోపరిమితిని 55 నుండి 60 కి పెంచాలి. ప్రస్తుతపు గ్రాట్యుటీ నిబంధనలు మార్చి, ప్రతి సంవత్సరము 15 గోనెల చొప్పున కరవు భత్యంతో కలిపి యివ్వాలి; మేస్త్రీ లందరికి సాధారణ కార్మికులకన్నా రెండు అణాలు యెక్కువయివ్వాలి. క్యాజువల్ కేలవు యధేచ్ఛగా వాడుకొనే అవకాశం కలిగించాలి. సీజనల్ కార్మికులను పనిలో ఉన్న కాలాన్ని బట్టి, ఖాయంచేయాలి మూడు మైళ్ళనుండి వచ్చే కార్మికులకు రవాణా సదుపాయం కల్పించాలి."

ఈదిగువనవారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు. శ్రీ యు తు లు బల్లమిల్లి మూరారెడ్డి (అధ్యక్షుడు) పి. వెంకటరాయుడు (ఉపాధ్యక్షుడు) కె. రామస్వామి (కార్యదర్శి) గెదాడ సీతయ్య, వి. వెంకటస్వామి (సహాయ కార్యదర్శులు) టి. వెంకన్న (కోశాధికారి) తాడిపత్తిరెడ్డి (వ్యవహర్త) మరో 21 మంది సభ్యులు.

పంచాయితీఎన్నికలు

విరూరు

విరూరు, ఆగస్టు 24 : గ్రామ పంచాయతీకి సభ్యులుగా శ్రీయుతులు ఎద్దుల పెంచలరెడ్డి, గొట్టిసుండాల బాపిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, తాళ్లా రమణారెడ్డి, పెనుబాక పెంచిరెడ్డి, కోప్పోలు సుబ్బయ్య, యర్రబిల్లి చిన పెంచలయ్య ఎన్నికైనారు.

పెదనింద్ర కొలను

శ్రీ మానపరాజు వెంకట్రాయప రాజును పంచాయతీ అధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

పెంటపాడు

గ్రామ పంచాయతీకి శ్రీమతి బావరి వెంకటరత్నం రెండోసారి ఎన్నికైనారు.

అమీన్ బాదా

గ్రామపంచాయతీ ఎన్నికలలో శ్రీ సీతాపతి భూలోక్, శ్రీ పోడ అప్పారావు, శ్రీ పెంటా పనకూలు, శ్రీ సిద్ధి చినవెంకట్రావు, శ్రీ కొమాకుల సూర్యనారాయణ, శ్రీ అంజూరు పోలరాజు, శ్రీ తొమ్మండ్ర అబద్దు గోగారలు ఎన్నిక అయ్యారు.

పి. ఇ. చిన్నాయెపాలెం

సభ్యులు-శ్రీయుతులు పరవారి శెట్టి వెంకట్రావు, బుద్ధరాజు పేరాజు, గంజి సత్యనారాయణమూర్తి, డక్కుమల్లి పామయ్య, పీసం పద్మయ్య, రామిరెడ్డి సూర్యారావు, సక్కా అప్పలస్వామి.

చోరగుడి

కృష్ణాపురం, ఆగస్టు 24 : చోరగుడి, పంచాయితీబోర్డు అధ్యక్షులుగా నల్ల జేరు రాజారావు ఎన్నికైనారు.

ఆత్మకూరు

పందికొట్కూరు తాలూకా ఆత్మకూరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ హుసేన్ సాహెబ్ ఎన్నిక అయినారు.

జాపట్ల ప్రాంత బియ్యం మిల్లుల యజమానులు

జాపట్ల, ఆగస్టు 21: ఈ ప్రాంతంలోని బియ్యపు మిల్లుల యజమానులు శ్రీ ప్రతాప సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమై తమ సంఘ కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు-శ్రీ ప్రతాప సత్యనారాయణ, కార్యదర్శి-శ్రీ కొమ్మనేని అంకులు, సహాయ కార్యదర్శి-శ్రీ గల్లి సత్యనారాయణ, సభ్యులు-శ్రీయుతులు, కొత్తిమాసు రాఘవయ్య, కొప్పరాజు రామకోటయ్య, జొమ్మి శెట్టి సుబ్బారావు, నంబూరి కోటీశ్వరరావు.

సంఘ సభ్యులు అమ్మకాలు, జరిపేటప్పుడు తప్పని సరిగా బిల్లులు యివ్వాలనీ, కొనుగోళ్లకు పరిధైన ధాన్యం పట్టీలు తయారుచేయాలనీ, నిశ్చయించారు. ఉద్యోగులకు పరిధైన లెఖ్ఖలు చూపాలని తీర్మానించారు.

బందరులో దుర్గంధ జలం

సంజాయిషీకిగడువు

బందరు, ఆగస్టు 24 : ఇటీవలగా సరిపోయినంతి నీరుసరఫరా అవకపోవడమేగాక, సరఫరాఅవుతున్న తిరుమాత్రం నీరు కూడా క్రిమి కీటకాదులతో దుర్గంధ భూయిష్టంగా ఉంటోంది. ఇది మన్నించి, మంచినీరు సరఫరా చేయకపోతే మేము యీ పురపాలక సంఘంలో వుండి ప్రయోజన మేమిటి? అని పురపాలక సభ్యులు శ్రీయుతులు కె. సత్యనారాయణరావు, ఎ. రామారావు, కె. మధుసూదన్ ప్రభృతులు 22 వ తేదీ సాయంకాలం సమావేశములో ఇంజనీరును ప్రశ్నించగా, ఈ విషయాలన్నీ విచారించి, యీ నెలాఖరు లోగా సంజాయిషీ చెబుతానని హామీ యిచ్చినట్లు తెలిసింది.

చేనవిలో నీటి సరఫరా అభివృద్ధికి 28 కొత్త కొళాయిలు వేశారు. ఆ కొళాయిలు సాంతము యేర్పాటు చేయకముందే నీరు ఎక్కువ ఖర్చు అవుతున్నవి. దీనికితోడు, చెరువులకు నీరు సరఫరాకాల్వలో నీరు సరిగా రాక పోవడము, నీటికొరతికు ముఖ్య కారణమని తెలుస్తున్నవి.

ఇప్పుడు కొత్తగా వేసిన 28 కొళాయిలు ఉండడమా తీసి వేయడమా అన్న సమస్యను యీపాటి సమావేశానికి వాయిదా వేశారు.

ఈ సమావేశంలో పెదన్నపోరు అనువాదకుడైన శ్రీ వావిలాల లక్ష్మీనరసింహశాస్త్రి మృతికి సంతాప వెల్లడిస్తూ, ఆయనపట్ల గౌరవ సూచకంగా రెండు నిముషాలసేపు మౌనంగా నిలబడ్డారు.

శ్రీయుతులు ఎ. రామారావు, ఎ. రామలింగంగారలు సూచించిన యిదినుక అంశాలు చేర్చి, 1955-56 సంవత్సరపు పరిపాలనా నివేదికను ఆమోదించారు. నివేదికలో చేర్చిన అంశాలలో కొన్ని :

శానిటరీ ఇంజనీరు, నీటి సరఫరా అభివృద్ధి ప్రణాళికను త్వరగా అమలు జరపాలి, లేదా ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీవారివద్ద తెచ్చిన డబ్బుకు వృధాగా పడీ తగిలి నష్టంవస్తుంది. అందుకని, యూడిపి చెరువు త్రివ్వకం పని వెంటనే ప్రారంభించాలి.

డ్రైనేజి పథకం ప్రథమశ్రేణిలో ఉన్నదిగాబట్టి, దానికి కావలసిన సామాన్ల మంజూరుచేస్తూ, పరిపాలనా సంబంధమైన అనుమతిని ప్రభుత్వం యివ్వాలి.

మచిలీపట్నం- హైదరాబాదు రోడ్డుకు, చెరువు వెళ్లేరోడ్డుకు రహదార్లశాఖ వెంటనే మరమ్మతులు చేయించాలి.

రైల్వే అధికారులు, రైల్వే ఫీడరు రోడ్డు, మరమ్మతు చేయించాలి రైల్వే రోడ్డు పోర్టురోడ్డు కూడలిలో ఉన్న వంతెనను బాగుచేయించాలి.

పట్టణంలో చాలా పనులకు మంజూరు యిచ్చి చాలా కాలమైనా ఆపనులను యింతవరకు ప్రారంభించనందుకు సభవారు విచారం తెలుపుతూ వెంటనే, ఆపనులను అమలు జరిగించాలని కోరారు.

హోటలు వారికి సంబంధించిన హైకోర్టు అప్పీలులో ఉన్న 4 వ్యాజ్యాలకు అడ్వొకేట్ జనరల్ కోరిన రూ॥ 1000 రుసుం ప్రభుత్వ అనుమతితో మంజూరు చేయాలని తీర్మానించారు.

పురపాలక రాబడి పెంపొందించాలి

బందరు, ఆగస్టు 18 : పురపాలక సంఘ అధ్యక్షులకి, సభ్యులకు, శ్రీ యస్. ఆర్. వై. గుర్నాథ్ ప్రసాద్ యీ ఉదయం పత్రికారం చేశారు.

శ్రీ విన్నకోట ఉదయ భీమరాజు మాట్లాడుతూ పురపాలక రాబడి పెరిగేందుకు కృషి చేయాలనీ, పన్నులు న్యాయంగా విధించాలనీ పక్షపాతం కూడదనీ అన్నారు. ఖర్చులో పొదుపు అవసరమని చెప్పారు. శ్రీ వి. కృష్ణవేణేశ్వరరావు నివేదిక చదివారు.

శ్రీ మెహదీహసన్ కృతజ్ఞత తెలుపుతూ పట్టణాభివృద్ధికి పురపాలక సభ్యుల, ప్రజలసహకారం అర్థించారు.

పార్కులో నిన్న సాయంత్రం జరిగిన బహిరంగసభలో శ్రీ కొత్తి రఘురామయ్య తమవి దేశ పర్యటనానుభవాలు వివరించారు. శ్రీ ఆర్. అచ్యుత రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య మాట్లాడారు. శ్రీ అంకెం వెంకటపతి నందనమర్పించారు.

ఇచ్ఛాపురం తాలూకా కాంగ్రెసు

ఇచ్ఛాపురం, ఆగ 23 : ఇటీవల జరిగిన తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో, కాలుగు కాంగ్రెసు దళాలు యేర్పాటు చేశారు. శ్రీయుతులు దక్కతి రామస్వామి రెడ్డి, చెందాళం కొండా వెంకట జగన్నాథం, లింగన పరమారిదాసు, చెందాళం సారసింహులు—యీ నలుగురిని దళనాయకులుగా నియమించారు. తాలూకాలో కరవు నివారణ కార్యక్రమం క్రింద వేసిన రోడ్లను, పక్కా రోడ్లుగా మార్చాలని కవిటి ఫిర్కా గ్రామాలలో మంచినీటి బావులు త్రివ్వించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం చెందాళం కొండా వెంకటజగన్నాథం అధ్యక్షతన జరిగింది.

ఇనాంలపై ప్రభుత్వ విధానం

టెక్కలి తాలూకా రైతు సభ విమర్శ

టెక్కలి, ఆగస్టు 24 : ఈ నాంలరద్దు సమస్యపై, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, ఈ తాలూకా ఇనాం రైతు సభలో విమర్శకు గురియైనది. ఈ సభ నిన్న యిక్కడి శ్రీ బి. ఎం. రెడ్డి అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాలనుండి సుమారు 200 మంది ఇనాంరైతులు హాజరైనారు. శ్రీ బి. ఎం. రెడ్డి, ఉపన్యాసంలో ఎనిమిదేండ్లుగా ప్రభుత్వం, యీ సమస్యను పరిష్కరించలేక పిరికితనంచూపుతోందనీ, ఇనాందార్లు, ఇనాంరైతుల పరిస్థితి మునుపటికన్నా అధ్వాన్నంగా తయారవుతోందనీ యిందుకు ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ఇనాందార్ల వాక్కులను కొనాడాలని ప్రభుత్వానికి ఉంటే, ఆ సంగతి నిర్భయంగా, నిర్మొగమాటంగా చెప్పాలి. అంతేగాని, ఇనాందార్లను, ఇనాం రైతులను కోర్టులపాలుచేసి అవస్థపెట్టడం భావ్యం కాదు" అని ఆయన అన్నారు.

1955 ఇనాంల శిస్తు చట్టాన్ని జిల్లా గెజెట్‌లో ప్రకటించిన 89 గ్రామాలకు (ఈ తాలూకాలోని) వర్తింపచేయకుండా వాయిదా వేస్తూ వాటికి 1948 శిస్తు తగ్గింపు చట్టం వర్తించేట్లుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. జీవనోపాధి కోల్పోయిన చిన్న ఇనాందార్ల పరిస్థితి దుర్భరంగా ఉన్నదిగాన, అలాంటి ఇనాందార్లకు ప్రభుత్వం న్యాయం కల్పించాలని కోరారు. శ్రీ పిట్టా రాజన్న అధ్యక్షుడు, బి. ఎం. రెడ్డి కార్యదర్శిగా, తాలూకా ఇనాంరైతు సంఘాన్ని ఏర్పాటుచేశారు.

అక్రమణల తొలగింపు

తహసీల్దారుకు అధికారం

కర్నూలు, ఆగస్టు 24: ప్రభుత్వ స్థలాలను అక్రమంగా అక్రమించుకొని ఇళ్ళు, పాకలు వగైరా వేసినా, పెర్లు వేసినా అలాంటివారిని తొలగించి వాటిపై వేసిన కట్టడాలను పెర్లను జప్తుచేసే అధికారం తహసీల్దారుకు యివ్వాలని ఆంధ్రప్రభుత్వం సంకల్పించింది.

ఇందుకోసం 1905 సంవత్సరపు భూమి అక్రమణల చట్టాన్ని సవరించడానికి బిల్లు తయారుచేసి ప్రభుత్వం ప్రకటించింది.

ఇప్పుడు అమలులో ఉన్న చట్టం ప్రకారం అక్రమంగా స్థలం అక్రమించుకొన్నవారిపై మామూలు కుల్కము లేదా అపరాధ కుల్కము విధించే అధికారము మాత్రమే తహసీల్దారుకు ఉన్నది కాని ఆ స్థలాలలోని ఆక్రమిపాస్తులు జప్తుచేసి వాళ్ళను వెళ్ళగొట్టే అధికారం లేదు. వారిని వెళ్ళగొట్టడం అవసరమనుకొంటే ఆయన రెవిన్యూ అధికారికి వ్రాయవలసి ఉన్నది. అపరాధకుల్కము విధించే అధికారం యిప్పుడు ఎలాగూ ఉన్నదిగాబట్టి ఆక్రమిపాస్తులు జప్తుచేసి స్థలాల నుండి వెళ్లగొట్టే అధికారం యివ్వడం సముచితంగా ఉంటుందని భావించినట్లు యీ బిల్లు ఆశయాలలో తెలియజేశారు.

తెనాలిలో అక్రమణల తొలగింపు

తెనాలి, ఆగస్టు 22: స్థానిక పంచాయతీ మంత్రి ఉత్తర్వు మేరకు, పురపాలక సంఘాధికారులు నిర్ణీత కార్యక్రమ ప్రకారం అక్రమణలను తొలగిస్తుంటే పేదప్రజలు గోలపెడుతున్నారు.

పట్టణకాంగ్రెసు కార్యదర్శి శ్రీ శిఖరం శంకరరావు, తొలగింపబడిన బీదలకు యితర్లా, యిళ్లుకట్టుకొనడానికి స్థలం చూపించి సాయపడాలని ముఖ్యమంత్రికి, స్థానికసంస్థల మంత్రికి విజ్ఞప్తులు పంపారు.

గ్రామాలలో రేడియో సెట్లు

ఈ ఏడు 500 ఏర్పాటు

కర్నూలు, ఆగస్టు 25: గ్రామాలలో సామూహిక రేడియో సెట్లు ఈ ఏడు 1956-57లో 500 యేర్పాటు చేస్తారు. ఒక్కొక్క సెట్టు శెబ్బని స్థిర పరికరాలతో సహా రు 800 అవుతుందని అందజా. ఇందులో కేంద్ర ప్రభుత్వం సగం యిస్తుంది. మిగతా సగం గ్రామస్తులు భరించాలి. ఈపథకంక్రింద 260 వేలు కేటాయించడమైనది.

1857 వీరుల స్మారక చిహ్నం

ఔరంగాబాద్, ఆగస్టు 24 : 1857లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వీరులకు చిహ్నంగా 25 అడుగుల ఎత్తు గల స్తంభాన్ని నెలకొల్పాలని ఈ పట్టణ పురపాలక సంఘం తీర్మానించింది. 1857 శతవార్షికోత్సవం జరిగే వచ్చే సంవత్సరం మార్చి 10 నాటికి ఇది పూర్తి అవుతుంది.

శాఖ ఫ్రాన్సిస్కో, ఆగస్టు 22 : అమెరికా ఉపాధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిక్సన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

సోమశిల ప్రాజెక్టు

ప్రణాళికలో చేర్చాలని వినతి

ఆత్మకూరు, ఆగస్టు 16 : ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసంస్థలు ఆందోళన చేస్తున్న సోమశిల ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళికలో చేర్చి పనిని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆత్మకూరు తాలూకా రైతు ప్రతినిధుల సమావేశంలో పెన్న తీరాన్నుంచారు. శ్రీ గంగవరపు తిరుపతినాయుడు అధ్యక్షతన వహించారు. శ్రీ గంగా రామణయ్య మాట్లాడారు.

తాలూకాలో వచ్చే నెలలో భూదానోద్యమ నాయకుల పర్యటనను జయప్రదం చేయడానికి గంగవరపు తిరుపతినాయుడు, చిన్న వెంకటసుబ్బయ్య, పుట్టారెడ్డిగారలతో ఒక సంఘం నియమించారు.

చిన్నరకం నీటి వనరులు, పంపింగ్ పథకాలు పరిశీలించి ప్రారంభించాలని చేజర్ల, పెర్కారు, విరువూరు, బట్టిపాడు, రేవూరు కాలువలు ప్రభుత్వం స్వాధీనపరచుకుని సరియైన నీటి వసతులు కలిగించాలని. తాలూకాలోని సుమారు 80 వేల బంజరు భూమిని రైతులకు యిబ్బంది లేకుండా చేదలకు పట్టా లివ్వాలని కోరుతూ తీర్మానాలు చేశారు. ఖోస్లా సూచనల ప్రకారం నాగార్జున సాగర్ కుడికాల్వ త్రివ్వెలెలూరు జిల్లా పెట్ల తాలూకాలకు ప్రయోజనం చేకూర్చాలని అధ్యర్థించారు. ఆత్మకూరు చెరువు 8, 4, సంఖ్యలు గల తూములు మరమ్మతు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

తాలూకా కాంగ్రెసు రైతు సంఘం ఏర్పాటుకు ఒక సంఘం ఎన్నుకున్నారు.

సభ్యులు - శ్రీయుతులు గంగవరపు తిరుపతినాయుడు (అధ్యక్షుడు) గంగారమణయ్య (కార్యదర్శి) నలిశెట్టి వెంకటరత్నయ్య - జి. వేణుగోపాలరెడ్డి, పుట్టారెడ్డి, వెలిదర్ల రమణయ్య, జి. చిన వెంకటస్వామి నాయుడు, కరణం సుందరయ్య.

కాకినాడ సరస్వతీ గానకళాశాల

కాకినాడ, ఆగస్టు 21 : సరస్వతీ గానకళాశాల ద్వితీయ వార్షికోత్సవాలు ఈనెల 15, 16 తేదీలలో జరిగాయి.

పురపాలక సంఘాధ్యక్షుడు దంటు భాస్కరరావు అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. శ్రీ ఇ. వి. ఆర్. సుబ్బారావు ప్రసంగించారు. అనంతరం కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పలిదిన సుబ్బారావు సంవత్సరాంతి నివేదికను సమర్పించారు. గత సంవత్సరం నవంబరు మాసంలో ప్రభుత్వం నిర్వహించిన సంగీత పరీక్షలలో కృతార్థులయిన కళాశాల విద్యార్థులను ఆయన అభినందించారు. రాత్రి శ్రీ అయ్యగారి సోమేశ్వరరావు వీణ కచేరీ చేశారు. శ్రీ చింతలపూడి త్రిమూర్తి మృదంగం వాయించారు.

రెండవరోజు జరిగిన ఉత్సవంలో కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. సాయంకాలం బాలికలు బృందగానం చేసి, వాద్య సంగీతం వినిపించారు. అనంతరం కుమారి సి. విజయలక్ష్మి గానం చేసింది. శ్రీ కంఠంపాటి లక్ష్మీనారాయణ శాస్త్రి ఫిడేలూ, శ్రీ త్రిమూర్తి మృదంగం వాయించారు. శ్రీ సుబ్బారావు సంచిత సమర్పణం చేశారు.

నిర్మాణ కార్యక్రమం నిర్వహణ బృందం

ప్రొద్దుటూరు, ఆగస్టు 19: ఈ తాలూకాకు నిర్మాణ కార్యక్రమ నిర్వహణ బృందం యేర్పాటు చేయడానికి కాంగ్రెసు కార్యకర్తలసమావేశం నిన్న శ్రీ రావుల మునిరెడ్డి అధ్యక్షతన జరిగింది. 15 మంది కార్యకర్తలతో బృందం నియమించుటకు తీర్మానించారు. నాయకుడుగా శ్రీ రావుల మునిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న తర్వాత నిర్మాణ కార్యక్రమశాఖల నాయకులుగా శ్రీయుతులు జి. మధ్వ మునిరావు, జారు వాగిరెడ్డి, వి. రంగయ్య, యస్. ఎ. వాగిరెడ్డి, మంచాల కృష్ణయ్య, ఆర్. రామలింగారెడ్డిలను యేర్పాటుచేస్తూ తీర్మానించారు.

కీ॥ శే॥ దుర్లభ సాహం

శ్రీ లచ్చన్న సంతాపం

కర్నూలు, ఆగస్టు 24 : విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ గౌతు లచ్చన్న ఇలా ప్రకటిస్తున్నారు: భారతలో ప్రముఖ కాంగ్రెసువాదిగా అనేక జాతీయోద్యమాలలో పాల్గొన్న కీ॥ శే॥ దుర్లభ సాహం మరణించిన వార్త విని దిగ్భ్రమచెందాను. ప్రథమంగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జాలు ఉత్సాహాన్ని రేకెత్తించింది ఆయనే. ఆనాటినుండీ యింతవరకూ మిక్కిలి సన్నిహితులుగా ఉండి పని చేశాం. రైతులకూ, నిర్భాగ్య ప్రజానీకానికి ఆయన అపార సేవ చేశారు. 1930-వ సంవత్సరంనుండీ అనేక జాతీయోద్యమాలలో పాల్గొని ఎన్నోసార్లు కారాగారానికి వెళ్లారు. ఆయన మరణంవల్ల శ్రీకాకుళంజిల్లాకు తీరని లోటు కలిగింది.

"ఆయన ఆత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను."

ఈచిత నేత్ర చికిత్స

రాజమండ్రిలో రెండు కేంద్రాలు

రాజమండ్రి, ఆగస్టు 23 : గోదావరీ క్లబ్ ఆధ్వర్యాన రెండు నేత్ర చికిత్సా కేంద్రాలను నీహోర్ వైద్య దళం తెరిచింది. శ్రీమతి లీలా త్రివిక్రమాచారి ప్రారంభించారు. శ్రీ వాడేపల్లి బాపిరాజు అధ్యక్షుల వహించారు. 2 వేల మంది రోగులు సలహా కోసం వచ్చారు.

శ్రీ ఆర్. డి. శర్మ యీ వైద్యశిబిరం దేశ వ్యాప్తంగా జరుపుతున్న కృషిని వివరించారు. ఆంధ్రలో 4 కేంద్రాలు తెరుస్తారని చెప్పారు.

తరువాతి రెండు శస్త్ర చికిత్సలను శ్రీ శర్మ చేశారు. 40 సెకండ్లలో రెండు చేతులతోను యీ శస్త్రచికిత్సా చేసి ప్రేక్షకులను ఆశ్చర్య చకితులను జేశారు.

శ్రీ భావరాజు రామచంద్రరావు వందన మర్పించారు.

విజయవాడలో రైల్వే పనివారి సమావేశం

విజయవాడ, ఆగస్టు 23: ఉత్తర, దక్షిణ గుంటూరు రైల్వేపనివారల సంయుక్త మహాసభ శ్రీ జి. యల్. నరసింగరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, ఎ. యస్. రాజు, కె. వి. కృష్ణారావు ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి రెండు శాఖలకూ విడివిడిగా దిగువ కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఉత్తర గుంటూరు: శ్రీయుతులు మేక కాసింపకాన్ (అధ్యక్షుడు), కె. సీతారామయ్య (కార్యదర్శి), యస్. రాఘవయ్య (కోశాధికారి), కె. భావన్నారాయణ, గురవయ్య, జి. రాజారావు (సహాయ కార్యదర్శులు), జార్జి (కార్యాలయ కార్యదర్శి). దక్షిణశాఖకు శ్రీయుతులు ఎం. ఎస్. జి. కృష్ణమూర్తి (అధ్యక్షుడు), యస్. వేణుగోపాలరావు (కార్యదర్శి), జడ్. సాధు (కోశాధికారి), ఎ. వి. రంగారావు, ఎ. శ్రీధరరావు, అలెగ్జాండర్, జేవిడ్ (సహాయ కార్యదర్శులు).

బందరు నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి

బందరు, ఆగస్టు 23: పార్లమెంటు ఎన్నికలకు బందరు నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీమండలి వెంకటకృష్ణారావును నియమించవలసిందని తాలూకా కాంగ్రెసు కార్యవర్గం అఖిలభారత కాంగ్రెసు సంఘానికీ ప్రదేశకాంగ్రెసు సంఘానికీ సిఫార్సు చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

తాలూకాలో తూర్పు కృష్ణాజిల్లా రాజకీయ మహాసభను జరపాలని నిశ్చయించి అందు కవసరమయ్యే ధనాన్ని సేకరించేందుకు శ్రీయుతులు పిన్నింటి పమిజేశ్వరరావు, యార్లగడ్డ బలరామూర్తి, భావరాజు వెంకటబలపతిగారలతో ఒక సంఘాన్ని నియమించారు. తాలూకాలో పంటలూ, మురుగునీటి వనరులనుగూర్చి ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించే నిమిత్తం శ్రీయుతులు యార్లగడ్డ బలరామూర్తి, మద్దాలి వెంకటేశ్వరరావు, భావరాజు వెంకటబలపతిరావు, వి. సుబ్బరాజులతో సంఘాన్ని నియమించారు.

వర్షాలవల్ల నష్టపడిన రైతులకు అప్పుగా ఇచ్చేందుకు ప్రభుత్వం తాలూకాకు మంజూరు చేసిన ధనం చాలదనీ అందువల్ల మరి కొంత ధనం మంజూరు చేయవలసిందనీ అభ్యర్థించారు.

ధాన్యాల ధరలు విపరీతంగా పెరుగుతున్నందువల్ల ప్రభుత్వం వెంటనే

ఉన్నతస్థాయి చర్చలు

అమెరికాకు శ్రీమతి సుంగ్ హితవు

జకార్తా, ఆగస్టు 26: చైనాతో ఉన్నతి స్థాయి చర్చలను ప్రారంభించవలసిందిగా చైనా ప్రధాని శ్రీమతి సూంగ్ చింగ్ లింగ్ అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఇండోనీషియా అధ్యక్షుడూ బాలీ కుకర్నో అతిథిగా ఈమె పదిరోజుల పాటు ఇక్కడ పర్యటించారు. ఆమె రేపా ఉన్నతి ప్రతినిధులను కలిసికోవాలని చైనా సుముఖంగా ఉందనీ ఇందుకు తగిన వాతావరణాన్ని నెలకొల్పి అసియా, పసిఫిక్ ప్రాంతాలలోని పరిస్థితిని మెరుగుచేయమనీ ఈమె అమెరికాను కోరారు.

చైనా కోస్తావద్ద అమెరికా సైనిక విన్యాసాలు

హాంకాంగ్, ఆగస్టు 24: చైనా కోస్తాకు సమీపంలో, అమెరికా నౌకాదళ సైనిక దళం విస్తారంగా నౌకా, వైమానిక విన్యాసాలను కొనసాగించిందనుకు కెంగ్ రేడియో విరసన తెలియ చేసింది.

సైనిక పర్యటల ద్వారా చైనాను రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో అమెరికా నౌకాదళానికి చెందిన 18 విమాన నౌకలు హెంగ్సూ దీవులమీద రెండు సార్లు ఎగిరాయని కెంగ్ రేడియో అమెరికాను దుయ్యబట్టింది.

దక్షిణ చైనా సముద్రంలో సైనిక విన్యాసాలు

కౌన్బ్రా, ఆగస్టు 24: ఆస్ట్రేలియా రక్షణ ఒడంబడిక కాబ్బాలు వచ్చే నెలలో దక్షిణ చైనా సముద్రంలో సైనిక విన్యాసాలు జరుపుతాయని ఆస్ట్రేలియా రక్షణ శాఖా మంత్రి ప్రకటించారు. వచ్చే నెల ఆఖరు వారంలో ప్రారంభమై అక్టోబరు నెల మధ్య వరకూ ప్రవర్తనలు జరుగవచ్చునని, ఫిలిప్పైన్ దీవుల వరకూ నౌకలు ప్రయాణం చేస్తాయనీ ఆయన అన్నారు.

బ్రిటన్ పాలిత ప్రాంతాలు

సమితి నియమాలు అమలు చెయ్యనాడదు

జెనీవా, ఆగస్టు 26: జాతివిత్వ నిర్మూలనకు వర్ణరాజ్యసమితి విధించే నియమాలను బ్రిటన్ సంరక్షక కృత్యంలో ఉన్న దేశాల్లోనూ, వలసపాలనలో వున్న దేశాల్లోనూ అమలు జరగాలని పట్టు పట్టినట్లయితే, యీ నియమాన్ని బ్రిటన్ అమలుపరిచిందని ఇక్కడి యీ సమస్యపై సమితి ఆశ్చర్యంలో జరుగుతున్న సభా వేళాన్ని హెచ్చరించింది.

సర్వప్రాంతాలకూ ఈ నియమాలు అమలు పరిచాలని ఈ బృందం సూచాన్ని ప్రతిపాదించాయి. ప్రస్తుతం బ్రిటన్ పాలనలో 45 ప్రాంతాలున్నాయి.

సమితిలో రష్యన్ ఉద్యోగిపై ఆంక్ష

న్యూయార్క్, ఆగస్టు 24: సమితి కార్యాలయంలో పనిచేస్తున్న ఒక రష్యన్ ఉద్యోగి గూఢచారి పనులు చేస్తున్నాడని అమెరికా ఆరోపించి నందువల్ల సమితి ప్రధాన కార్యదర్శి అతని ఉద్యోగంలోంచి తొలగించాడు. ఆ ఉద్యోగి (రిచార్డ్ ఇవాన్ విన్ స్కెట్రోవ్) నిన్నటి నే అమెరికానుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లాడు.

భారత పారిశ్రామిక అభివృద్ధి

బ్రిటిష్ ఇంజనీర్ల రాక

లండన్, ఆగస్టు 24: ద్వితీయ ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధికి తగిన సలహాను భారత ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఒక బ్రిటిషు ఇంజనీర్ల సంఘం త్వరలో భారతదేశానికి వస్తున్నారు. భారత ఆర్థికశాస్త్ర నిపుణుడు సర్ ఎరిక్ బోల్స్ ఈ సంఘానికి నాయకత్వం వహిస్తారు. వీరిలో ముగ్గురు ఈ నెలాఖరు వరకు ఢిల్లీకి వచ్చి, పారిశ్రామిక కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు.

అమృత కౌర్ ఆస్ట్రేలియా పర్యటన

కౌన్బ్రా, ఆగస్టు 24: భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి రాజకుమారి అమృతకౌర్ అక్టోబరు 1 నుంచి 19 తేదీలమధ్య ఆస్ట్రేలియాలో పర్యటిస్తుందని ఆస్ట్రేలియా కాత్కా లిక్ విద్యాశాఖామంత్రి వెల్లడించారు. న్యూజిలాండ్‌కు వెళ్లేముందు ఈమె కొద్దిరోజులు సిడ్నీలో ఉంటారు. తిరుగుప్రయాణం మెల్బోర్న్, కౌన్బ్రా పట్టణాలకు జరుగుతాయి. వైద్య శాఖోద్యోగులతో సంప్రదింపులు జరిపి, ఉష్ణమండల వ్యాధుల విషయంలో జరుగుతున్న పరిశోధనలను పరిశీలిస్తారు.

ఫ్రెంచిటోగోలాండ్‌లో జనవాక్య సేకరణ

పారిస్, ఆగస్టు 26: పశ్చిమాఫ్రికాలోని ఫ్రెంచి టోగోలాండ్‌లో స్వపరిపాలన కావాలా, లేక ఇప్పటిమాదిరి ఫ్రెంచి ధర్మకర్తృత్వంలో నే ఉండాలా? తేల్చడానికి జనవాక్యం సేకరించడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిశ్చయించింది.

జనవాక్యసేకరణ ఆగస్టు 26 తేదీ జరుగుతుంది.

స్వపరిపాలనకే ప్రజలు నిర్ణయించుకొన్నప్పటికీ, కేవల కూ, విడిపోవడం వ్యతిరేకాలను ఫ్రెంచి పాలకులే నిర్వహిస్తారట.

బ్రిటిష్ టోగోలాండ్ గోల్డ్‌కోస్టుతో లీనం కావాలని జనవాక్య నిర్ధారణ ద్వారా నిర్ణయించుకుంటే.

క్ర. సం.	పని పేరు.	పెండరు డాక్యుమెంట్లు ఫారీదు. పెట్టు 1 కి అమ్ము కభువన్నతో పాటు.	ఎర్నెస్టుమనీ.	సెక్యూరిటీ డిపాజిట్.	డిపాజిట్.
I	కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఎక్స్‌టెంషన్ టు ఫారెస్ట్ అండ్ ఎకౌంట్స్ బిల్డింగ్	6-1-6 అరురూపాయల ఒక అణా			
	(ఎ) రిటర్నింగ్ ఆఫ్ సిగ్నల్ కాబిన్	11-2-9 పదకొండు రూపాయల రెండణాలతో మిగిలి పైసలు.	రూ. 560/-	నిల్.	
	(బి) ఎరక్టింగ్ ఎ పోర్టుసిగ్నల్ మాస్టు.	7-1-9 ఏడు రూపాయల ఒక అణా తొమ్మిది పైసలు.	రూ. 125/-	రూ. 125/-	
II	కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బార్బు సూపర్ హైజ్డు కాబిన్ అండ్ బ్లోరేజ్ షెడ్	6-1-6 ఆరు రూపాయిల ఒక అణా			
	ఎట్ ది పోర్టు ఆఫ్ మసులిపట్నము.	ఆరు పైసలు.	రూ. 220/-	నిల్.	
IV	ఎరక్షన్ ఆఫ్ ఎపోర్టు సిగ్నల్ మాస్ట్ ఎట్ ది పోర్టు ఆఫ్ మసులిపట్నము.	7-1-9 ఏడు రూపాయల ఒక అణా తొమ్మిది పైసలు.	రూ. 140/-	రూ. 140/-	

స్టేటు పోర్టు ఆఫీసు, కాకినాడ 16-8-56.

ఎల్. టి. ఎట్టి, స్టేటు పోర్టు ఆఫీసరు.



ఏజెంట్లు: మెసర్స్, కె. జె. ఫ్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం

అధ్యక్షుడు శ్రీ దేశ్‌ముఖ్

ఢిల్లీ, ఆగస్టు 26: విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షుడిగా మాజీ ఆర్థిక మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ అంగీకరించారని విన్న కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది. విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ కోరికపై ఈ పదవిని స్వీకరించడానికి ఆయన అంగీకరించారని కూడా ఈ ప్రకటనలో తెలిపారు. (ఈ వార్తను రెండురోజుల క్రితమే ఆంధ్రపత్రిక ప్రకటించింది.)

ఐతే ఈ పదవీ నిర్వహణకు శ్రీ దేశ్‌ముఖ్ నామమాత్రపు జీతం అంటే నెలకు ఒక్క రూపాయి మాత్రం తీసికొంటారు. అనుకూల ఈ పదవికి నెలకు మూడువేల రూపాయల జీతం ఇస్తారు.

ఇదివరలో విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీ హుమాయున్ కబీర్ మొదట అధ్యక్షుడుగా ఉన్నారు. ప్రభుత్వంనుంచి ఆయన తప్పుకొన్న తరువాతి, శ్రీ హృదయనాథ్ కుంజ్రూ సంఘాధ్యక్షులుగా ఈ సంఘ అధ్యక్షునిగా నియమించారు. గత మార్చి 31 తేదీనుంచి అమలులోనికి వచ్చిన చట్టం ప్రకారం ఈ సంఘానికి ప్రత్యేక పూర్తికాలపు అధ్యక్షునిగా శ్రీ దేశ్‌ముఖ్ వ్యవహరిస్తారు. ఇందువల్ల ఆయన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ఈ రాజీనామా యీనెల 27 నుంచీ అమలులోనికి వస్తుంది.

నాగాల విద్రోహ పద్ధతులు

జనరల్ తిమ్మయ్య వివరణ

కలకత్తా, ఆగస్టు 24: నాగాప్రాంతాలలో ఎవరు విధేయులో, ఎవరు కాదో తేల్చడం సులభసాధ్యంగా వున్నదని ఆ ప్రాంతంలో పర్యటించి వచ్చిన జనరల్ తిమ్మయ్య విలేకరులతో చెప్పారు.

ఆగస్టు 15 న జరిగిన ఒక సంఘటన నను ఆయన ఉదహరించారు. ఆ రోజున ఒక సైనికోద్యోగి గస్తీ తిరుగుతూ, కొందరు కప్పకపోతున్న మనుగడు నాగాలను చూచారు. వారు మామూలు వారే అనుకొని దగ్గరకు వచ్చేసరికి, కాలంపలు త్రోసే పి, తుపాకులుతీసి వారు ఆ ఉద్యోగిమీద కాల్పులు మొదలుపెట్టారు. అప్పుడుపుండి ఆ ఉద్యోగికి అపాయం ఏమీ జరగలేదు. ఇటువంటివే చాలా సంఘటనలు వున్నాయి.

నాగా విద్రోహులలో చాలామంది పూర్వం భారత సైన్యంలో పనిచేసిన వారే అవడంవల్ల వారికి మనస్థైర్యం పనిచేసే పద్ధతులు తెలుసునని, అందువల్ల మనస్థైర్యం కదిలికలు, వాటి పద్ధతులు అన్నీ ఆకళింపు చేసుకొని వారు వ్యవహరిస్తున్నారని గూడా జనరల్ తిమ్మయ్య చెప్పారు.

"నాగాప్రాంతంలో సైన్యము, పౌరశాఖలు బాగా కలిసి పనిచేస్తున్నాయి. సైన్యం పట్టుదలతో పనిచేస్తుంది. ఈ వర్షాకాలం కాగానే ఇంకా గట్టి పనికి దిగుతుంది. నాగాలకు బయటినుంచి ఆయుధాలు లభిస్తున్నట్లు కన్పించదు. చాటుమాటు యుద్ధాల్లో గూడా పాత ఆయుధాలే వాడుతున్నారు" అన్నారు.

కార్మికుల ప్రావిడెంట్ ఫండ్

ముందు ముందు హెచ్చింపు

ఢిల్లీ, ఆగస్టు 24: కార్మికులకందరికీ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కలిందడమే ప్రభుత్వ ఉద్దేశ్యమనీ, రేటు హెచ్చింపువిషయం తరువాతి చూసుకోవచ్చునని రాజ్యసభలో కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ అన్నారు.

కార్మికులు, యజమానులు చెల్లించే ప్రావిడెంట్ ఫండ్ రేటును హెచ్చించాలని ఇందుకు సంబంధించిన బిల్లానికి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. వి. శేఖర్ సవరణ ప్రతిపాదించారు. దీనిపై మాట్లాడుతూ ఉపమంత్రి ఇలా అన్నారు: "కార్మికుల కందరికీ ఈ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కలుగచేయాలని ప్రభుత్వ ఉద్దేశం. ఈ సదుపాయం కల్పితరువాతి రేటు హెచ్చింపు విషయం చూసుకోవచ్చు. ఈ విషయాన్ని ప్రణాళికా సంఘం ఇదివరలోనే పరిశీలించింది. వారు వివరంగా పరిశీలించాలని అనుకున్నారు. కార్మికులు అధికజీతాలు పొందవలసిందే కాని ఇందువల్ల పరిశ్రమలను మూసివేసే పరిస్థితి రాకూడదు. కార్మికుల శ్రేయస్సునుకోరి ఎవ్వరూ కూడా ఇలాంటి పరిస్థితి కలగాలని అనుకోరు. సంవత్సరాలకొద్దీ కార్మికులను తాత్కాలిక పదవులలోనే ఉంచుతున్నందువల్ల బాగుగనులు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులలో నూటికి 70 మందికి ఈ సౌకర్యం లేదనుట నిజమే. ఈ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుంది."

శ్రీ శేఖర్ సవరణబిల్లును ఇద్దరు సభ్యులు శ్రీ భూపేష్ గుప్త (కమ్యూ), శ్రీ బోద్రా (జెమ్షెడ్‌పూర్) మాత్రం సమర్థిస్తూ మాట్లాడారు. రాజ్యసభ ఈ బిల్లును తిరస్కరించింది.

చర్మ వస్తువుల తయారీ

శిక్షణా సంస్థ ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 24: తోలు, పాదరక్షల తయారీకి సంబంధించిన శిక్షణ సంస్థలను ఏర్పాటు చేసే రెండు ప్రణాళికలను కేంద్ర వాణిజ్య పారిశ్రామిక శాఖ ఆమోదించింది. ఇందుకు తొమ్మిదిలక్షల రూపాయలు ఖర్చు అవుతాయి.

ఈ సంస్థలలోఒకటి నుద్రాసులోను, రెండోది ఆగ్రాలోను నెలకొల్పుతారు. ప్రతి సంవత్సరం సుమారు నూరుమందికి శిక్షణ ఇస్తారు.

ఆగ్రాలో ఒక శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. దీనికి నుద్రాసులో ప్రభుత్వం పడిపోవు పాదరక్షల శిక్షణ కేంద్రంతో చైంది. ఈ కేంద్రాలు చాలా లాభకరంగా పనిచేశాయి. ఈ కేంద్రాలలో పనిచేసే పరిశ్రమలతో పనిచేసే శిక్షణ గరపుతారు. ఇందుకు సైనికులకు తోడుగా మరో నలుగురు నిపుణులు త్వరలోనే వస్తారు.

జీవిత భీమాసంస్థ

మండల ఉద్యోగుల నియామకం

ఢిల్లీ, ఆగస్టు 24: జీవిత భీమా సంస్థ నిర్వహణకు మండల ఉద్యోగులను భారత ప్రభుత్వం నియమించింది. ఈ సంస్థ పనిచేసే మొదటి 1 సంవత్సరాలలోనికి వస్తుంది. ఐతే ఈ సంస్థలో ఎవరిని నియమించాలన్నది ఇంకా నిర్ణయం కాలేదనీ, సెప్టెంబరు 1 నాటికి అంతా పూర్తి కావచ్చునని కార్యనిర్వాహక శాఖ ఉపమంత్రి శ్రీ యం. యం. మహరాజ్యసభలో చెప్పారు. ఈ సంస్థకు సంబంధించిన నిబంధనలు పూర్తి అయినట్లేనని, వీటిని ఈ పార్లమెంటు సమావేశంలోనే ప్రతిపాదిస్తారనీ మహా ఆయన అన్నారు.

రాజ్యాంగ సవరణ

చిల్లరబిల్లులు వద్దని నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 24: "రాజ్యాంగ సవరణకు చిల్లరగుల్లరగా బిల్లులను ప్రవేశపెట్టటం ఏమంత బాంధనీయం కాదు" అని భారత రాజ్యాంగంలోని 6 వ షెడ్యూలును సవరించటానికి శ్రీమతి ఖాంగ్లా (కాం-అస్సాం) ప్రవేశపెట్టిన బిల్లుపై మాట్లాడుతూ శ్రీ నెహ్రూ లోక్‌సభలో చెప్పారు.

అస్సాం పర్వత ప్రాంత జిల్లాలలోని స్వతంత్ర ప్రతిపత్తిగల 6 జిల్లా సంఘాలు తమ కార్యకలాపాలను సక్రమంగా నిర్వర్తించటానికి వీలుగా వీటి ఆర్థికపరిస్థితిని పటిష్టంచేయాలనీ దీనికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించాలనీ శ్రీమతి ఖాంగ్లా కోరారు.

బిల్లుపై చర్చజరిగే సమయంలో శ్రీ నెహ్రూ కల్పించుకుని యిలా అన్నారు. "రాజ్యాంగంలోని అరవై పెడ్యూలులను సవరించవలసి ఉన్నదనటంలో నాకెలాంటి సందేహం లేదు. అయితే ఈ సవరణ ఏవిధంగా జరగవలసినదీ నేను ఖచ్చితంగా చెప్పలేను. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం ఈ అంశాన్ని జారవిడిచిందని గౌరవపురస్సరంగా చెప్తున్నాను. అయితే వారు బిచ్చికంగా యీ విషయాన్ని దాటేశారని నే నటంలేదు.

ఈ నిబేధిక సవరణకు ఒక గడువును నిర్ణయించి దాన్ని ఆ తేదీనాటికి ప్రభుత్వానికి అందజేయాలని వీరు నిశ్చయించుకున్నారు. దీనివలంగా యీ సభ్యులు చివర చివరకు తొందరపడవలసివచ్చింది. ఇలాంటి ప్రధానమైన అంశాన్ని అస్తవ్యస్తంగా పరిష్కరించేందుకు వారికి మనస్కరించలేదు కాబట్టి వారు యీ విషయాన్ని సమగ్రంగా పరిశీలించలేకపోయారు.

తరవాత శ్రీమతి ఖాంగ్లా తమ బిల్లును ఉపసంహరించుకున్నారు.

అనాథ శిశుసంరక్షణాలైసెన్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: స్త్రీలు 18 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లల పోషణకు సంబంధించిన అనాథ శిశు సంరక్షణ సంస్థలను అభివృద్ధి పరచి లైసెన్సులను మంజూరు చేయాలని కోరుతూ, రాజమాత శ్రీమతి కమలేందుమతి సా ప్రవేశపెట్టిన బిల్లును లోక్‌సభ పార్లమెంటు పరిశీలక సంఘానికి పంపింది.

నేపాల్‌ప్రభుత్వంతో కాంగ్రెసు తెగతెంపులు

ఢిల్లీ, ఆగస్టు 24: నేపాల్ ప్రభుత్వానికి ఇంతవరకూ ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకోవాలని నేపాల్ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. జాతీయ శ్రేయస్సు, ప్రజాస్వామ్యాల దృష్ట్యా ప్రస్తుత మంత్రివర్గాన్ని తక్షణమే రద్దుచేయమని రాజకుటుంబాన్ని కోరుతుంది. ప్రస్తుతం ప్రజాపరిషత్ పక్షం అధికారంలో ఉంది.

ఏపనికి ఆపనికే మజూరీ

ప్రభుత్వ విధానమని వివరణ

ఢిల్లీ, ఆగస్టు 24: ఏపనికి సంబంధించిన మజూరీ ఆపనికే ఇచ్చేటట్లు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని శ్రీ ఆజాముద్దీన్ మొహీయుద్దీన్ ప్రశ్నకు కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ లోక్‌సభలో సమాధానం ఇచ్చారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఈవిధానం కొంతమేరకు లోపభూయిష్టంగా ఉంది. ఇందువల్ల కార్మికులకు అధికంగా ఆదాయం వస్తున్నట్లు తేలింది. కొన్ని సందర్భాలలో వారు మామూలుగా సంపాదించేదాన్ని ఏపని మజూరీ ఆపనికే పరిమితంచేసి ఈయడంవల్ల రెట్టింపు ఆదాయం పొందుతున్నారు. పనినిబట్టి మజూరీ ఈయడమనే సూత్రాన్ని అనుసరించాలన్నది ఏకైక పరిశ్రమకూ ప్రత్యేకించిందేదీ లేదు. ఒక పరిశ్రమలోని కొన్ని శాఖల్లో ఏపనికి ఆపనిమజూరీ ఈయడానికి సాధ్యం కుదురుతుంది. మరికొన్ని శాఖల్లో కాలాన్ని బట్టి మజూరీ ఇవ్వవలసిఉంది. సూలుపరిశ్రమలు, అప్పు యంత్రాలు, కాగితం, పంచదార మొదలగు అనేక పరిశ్రమలలో ఏపని మీద ఆపనికి ఇచ్చే సూత్రాన్ని ఆచరణలో పెట్టారు. సాధ్యమైనంత వరకూ దీనిని అమలు చేయాలనే ప్రభుత్వం ఉద్దేశిస్తోంది.

స్వచ్ఛంద సైనిక దళం బిల్లు

ఢిల్లీ, ఆగస్టు 24: జాతీయ స్వచ్ఛంద సైనికదళంలో చేరే వారికి సైనికశిక్షణ ఇచ్చేందుకు వీలు కలిగించే జాతీయ స్వచ్ఛంద దళ బిల్లును వీరైతే ఈ సమావేశంలోనే ప్రవేశపెడతామని లోక్‌సభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

మొదటలో ఈబిల్లును సభా కార్యక్రమంలో చేర్చారుకాని, తరువాత ఉపసంహరించారు. సభకు తగినంత అవకాశం ఉండదన్న కారణంతో ఈ బిల్లును తగ్గించినట్లు శ్రీ కామత్ ప్రశ్నకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ పిన్జా సమాధానం చెప్పారు.

పరిశ్రమల సహాయ సంస్థలు

కొన్ని రాష్ట్రాలు కలసి ఏర్పరుచుకోవచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: దేశంలో దాదాపు రాష్ట్రాలలో 18 పరిశ్రమల ఆర్థిక సహాయసంస్థలు (కార్పొరేషన్లు) ఏర్పడ్డా, మధ్యరకం పరిశ్రమలకు, లఘు పరిశ్రమలకు జరిగిన సహాయం మాత్రం అల్పమైనదని ఆదాయం, రక్షణ ఖర్చులమంత్రి శ్రీ అరుణ్ చంద్రగుహ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఇందుకు కారణాలను వివరిస్తూ చట్టంలోని అంశాలు కొన్ని ఇందుకు అడ్డం వస్తున్నాయని, ప్రభుత్వం వాటిని సవరించడానికి ఆలోచిస్తున్నదని శ్రీగుహ చెప్పారు.

"అదీకాక కొన్ని కొన్ని రాష్ట్రాలు సంస్థలను పెట్టలేకపోతున్నాయి. అటువంటి సందర్భంలో రెండు, మూడు రాష్ట్రాలు కలిసి ఒక సంస్థను పెట్టుకునే ఏర్పాటు గూడా చేస్తున్నాము. అందుకే ఇప్పుడు ఈ బిల్లును తెస్తున్నాము అని ఆయన ఈ సంస్థలచట్టం (సవరణ) బిల్లును సభలో ప్రతిపాదిస్తూ అన్నారు.

కరెన్లతో బర్మా సేనల పోరాటం

రంగూన్, ఆగస్టు 26: రంగూన్‌కు 110 మైళ్లలో, మార్టబాన్‌వద్ద కొండ ప్రాంతంలో కరెన్ తిరుగుబాటుదారులతో బర్మా సైన్యం హోరాహోరి పోరాడుతోంది.

కిందటి శనివారం మొదలు మంగళవారంవరకూ తిరుగుబాటుదారు మూడు సార్లు మార్టబాన్ పట్టణంపై దాడిచేసి దోచుకుని ధ్వంసకాండ జరిపారు.

బర్మా సేనలు వెళ్ళి వారిని తరిమగొట్టాయి.

ఆంధ్ర బాలల చిత్రకళా ప్రదర్శన

కాకినాడ, ఆగస్టు 22: "బాపూజీ చిత్రకళా నికేతన్" యాజమాన్యాన ఆంధ్రరాష్ట్ర బాలబాలికల ద్వితీయ చిత్రకళా ప్రదర్శనం అక్టోబరు 21 వ తేదీనుండీ 28 వ తేదీ వరకూ జరుగుతుంది.

ప్రదర్శన ఆగస్టు 30 వ తేదీనుండీ సెప్టెంబరు 4-వ తేదీ వరకూ జరుగుతుందని ఇదివరలో ప్రకటించారు. చిత్రకారులూ సంస్థలూ వ్యవధి కోరుతున్నందువల్ల ప్రదర్శన నిర్వాహకులు ప్రదర్శనను పై తేదీలవరకూ వాయిదా వెయ్యవలసి వచ్చింది. వివరాలు కార్యదర్శికి (బాపూజీ చిత్రకళా నికేతన్, సూర్యారావుపేట) వ్రాసి తెలుసుకోవచ్చును.

కాలేరు, ఆగస్టు 20: ఆంధ్ర విశ్వవిద్యాలయ వైద్యపరిషత్తు విశాఖపట్టణం వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు డి. గోవిందరెడ్డి ఎన్నికైనట్లు రిజిస్ట్రార్ తెల్పుతున్నారు.

శ్రీ రెడ్డి మూడు సంవత్సరాలపాటు ఈ పదవిని నిర్వహిస్తారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలుచేసిన టెండర్లు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, జాయింట్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, నెం. 1 వారిచే జాయింట్ స్థలము ఎడమ గట్టున నున్న వారి ఆఫీసువద్దు, విజయపురి పోస్టు, నల్లగొండ జిల్లా, హైదరాబాదు స్టేటు, 12-9-56 తేదీ సాయంకాలం 5 గంటలవరకు అందుకోబడును. టెండర్లు 12-9-56 తేదీ సాయంకాలం 5 గంటలకు తెరువబడును.

టెండరు ఒకటికి రు. 4-1-0 చెల్లించినట్లో పెద చెల్లివారిగుండి టెండరు ఫారములు తదితర డాక్యుమెంట్లు 27-8-56 తేదీనుండి 10-9-56 తేదీవరకూ పొందవచ్చును.

క్ర. సం.	పని పేరు	ఎర్నెస్టుమనీ	పని పూర్తిచేయు గడువు
1.	నాగార్జునసాగర్ డాం నిర్మాణానికి అవసరమైన "స్పేస్ బ్లాక్స్" సరఫరా చేయుట మరియు సప్లయి చేయుట.	రు. 16,000	6 నెలలు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
జాయింట్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1, నాగార్జున సాగర్ ప్రాజెక్టు.

ప్రకటన

1956 సం॥ జీవితభీమా కార్పొరేషన్ ఆక్టు నిబంధనల మనుసరించి భారత దేశంలో జీవితభీమా వ్యాపారం చేసేవారి వ్యాపారసంబంధమయిన రికార్డులు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే పరిపరమకొనబడును.

భీమా వ్యాపారం చేసేవారి వ్యాపారమును సంకలితము చేసే విధానంలో తొలి దశగా నుద్రాసు నగరంలో ప్రాంచి కార్యాలయాలుగల సంస్థల ఈ దిగువ వివరించిన జీవిత భీమా దారులయొక్క జీవిత భీమా సంస్థల స్థలములకు వారియొక్క పేర్లకు ఎదురుగుండా చూపబడిన ఆయా తేదీలలో ఆ స్థలములకు చూర్పుబడును.

పాలసీహోల్డర్లు మరియు ఏజంట్సు యింక అన్ని విషయములకు కొత్తగా చూర్పు చేయబడిన ఆ ఆఫీసు అడ్రసులకు వ్రాయవలెను. ఈ దిగువ వివరించిన మొదటి తొమ్మిదిన కంపెనీలయొక్క పాలసీహోల్డర్లు తమ పాలసీల్రీందె చెలించవలసిన మొత్తమును 2 వ అంతస్తు, 'ఓరియంటల్ బిల్డింగ్' ఆర్మీనియన్ వీధి, నుద్రాసు-1 వారి కేవ కౌంటర్ వద్ద చెల్లించవలెను. దిగువ వివరించిన తక్కిన కంపెనీల పాలసీదార్లు హిందూస్థాన్ కో-ఆపరేటివ్ బిల్డింగ్సు లిమిటెడ్, 107, ఆర్మీనియన్ వీధి, నుద్రాసు-1 లో వారి 2, 3 అంతస్తులలోగల కేవ కౌంటర్ వద్ద చెల్లించవలెను.

సం.	స్థలము చూర్పుచున్న జీవితసంస్థపేరు	చూర్పు చేయబడు తేదీ	ఆఫీసు చూర్పు చేయబడ్డ స్థల వివరము.
1.	నేషనల్ అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కెనడా	26-8-1956	(రెండవ అంతస్తు) 'ఓరియంటల్ బిల్డింగ్' ఆర్మీనియన్ వీధి, నుద్రాసు-1.
2.	ప్రూడెన్షియల్ అస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
3.	మెట్రోపాలిటన్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	27-8-1956	
4.	లక్ష్మీ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్	,,	
5.	న్యూ ఏషియాటిక్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
6.	యూనీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
7.	ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్	,,	
8.	గ్రేషామ్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లి॥	30-8-1956	
9.	స్టెర్లింగ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	27-8-1956	
10.	న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ లి॥	27-8-1956	(3 & 4 అంతస్తు) 'హిందూస్థాన్ కో-ఆపరేటివ్ బిల్డింగ్స్' 107, ఆర్మీనియన్ వీధి, నుద్రాసు-1.
11.	ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
12.	వెస్టర్న్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
13.	ఇండస్ట్రియల్ & ప్రూడెన్షియల్ ఎస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
14.	జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్	28-8-1956	
15.	బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
16.	నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
17.	ఏషియన్ అస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
18.	వారెన్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
19.	కలకత్తా ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
20.	యూనివర్సల్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
21.	ఇండియన్ మర్కంటైల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
22.	ఆల్ ఇండియా జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
23.	జయభారత్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
24.	బ్రిటిషు ఇండియా జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	29-8-1956	
25.	ఇండియన్ గ్లోబ్ ఇన్సూరెన్సుకంపెనీ లి॥	,,	
26.	ఫ్రీ ఇండియా జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
27.	ఈస్టు & వెస్టు ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
28.	జనిత్ అస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
29.	సెంటినల్ అస్యూరెన్సు కంపెనీ లి॥	,,	
30.	ది బంగలక్ష్మీ ఇన్సూరెన్సు లి॥	,,	
31.	విశ్వభారతి ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
32.	జాగపూర్ పైనీర్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
33.	ఆర్యన్ కాంటినెంటల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	,,	
34.	దీపక్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥	30-8-1956	

TATA
PR

సంపాదకునకు లేఖలు

ఫ్యాక్టరీలకు చెరకు విస్తీర్ణ నిర్ణయంలో జాగు

ఆర్యా! ఆంధ్రలో పంచదారఫ్యాక్టరీలకు చెరకు సరఫరా కాలమే విస్తీర్ణం రాబోవు సంవత్సరమునకు యింత వరకు నిర్ణయం కాలేదు. చెరకు కొన్ని ప్రాంతాలలో అట్టాబరు నెలలగాయతు పక్వమునకు వస్తుంది. ఈ యేడు ఫ్యాక్టరీలకు ఎక్కువ పట్టయి చేయాలనే ఆశతో ఆయాప్రాంతములలోని ఫ్యాక్టరీలకు దగ్గరలో వున్న రైతులు చెరకు తోటల విస్తీర్ణం పెంచారు. ప్రతి సంవత్సరము యీ విస్తీర్ణ నిర్ణయ ప్రకటన ఆలస్యంగా జరుగుట వైగా ప్రతి సంవత్సరము, చెరకుప్రాంతము మారుచుండుటచేత 3 సంవత్సరములు వరకు పుండవలసిన తోటల రైతులు ఎక్కువ కష్ట నష్టములకు గురి అవుతున్నారు. విస్తీర్ణ నిర్ణయంలో కొన్ని ప్రాంతాలు కలపుట, కొన్ని తీసివేయడం జరుగుతుంటేది. అందువై రైతుల ఆందోళ భవితంగా ఆంధ్ర ప్రభుత్వము సుబ్బారెడ్డి అధ్వర్యాన సంఘము వేయడం ఆ సంఘం విచారణ జరపి నివేదిక యివ్వడంకూడా జరిగినది. కాన్ని ఫ్యాక్టరీలవారు విస్తీర్ణం నిర్ణయింపబడ్డని ఎక్కడ లభ్యమయితే అక్కడ తీసుకొంటామని ప్రభుత్వమునకు విన్నవించారు. ఆ విధానం వలన ఫ్యాక్టరీయ జమాసులయిన [illegible] పచ్చినటోట వారికి మ్టులైన రైతులుండి - దూర ప్రాంతాలనుండి యైనా చెరకులు తెచ్చుకొనేందుకు ప్రయత్నించుచున్నారు.

విస్తీర్ణం నిర్ణయం కాకపోతే రైతులకు స్థిరంగా చెరకును సమ్మకోవడానికి ఆస్కారంలేదు. గనుక విస్తీర్ణ నిర్ణయం అవసరం. ఆ నిర్ణయం కూడా ఎగ్రిమెంట్లు వగైరా ఫ్యాక్టరీల వారి యాజమాన్యం లేకుండా డిపార్టుమెంటువారి అధికార్ల సమక్షంలో జరగాలి. లేకపోతే విస్తీర్ణ నిర్ణయంలో ఫ్యాక్టరీ యజమానులు కావాలని కొందరిని విడిచిపెట్టే అవకాశం ఉంటుంది. కనీసం 1956-57 సంవత్సరం ఫ్యాక్టరీలకు ఏ వ్యక్తి ఎంతెంత చెరకు పండయిచేశారో ప్రభుత్వం తెలుసుకొని అంత విస్తీర్ణం రాబోవు రి సంవత్సరములు వరకు యివ్వవచ్చు. అట్టివారికి మాత్రం అవకాశం యిచ్చి మిగిలిన చెరకు, ఫ్యాక్టరీ యజమానులు వారిష్టము వచ్చిన ప్రదేశంలో యిష్టమువచ్చిన వారినుండి పొందుటకు అవకాశం యిస్తే అభ్యంతరం ఉండదు. ఫ్యాక్టరీని నమ్ముకొని తోటలు వేసిన రైతులు స్థిమిత పడగలరు.

పెల్లం ఆడుకొనే రైతులు గాను, ఎడ్లు, వగైరా కొనుటకు వదలు [illegible] సమ్మకోవడం [illegible] ఆడుకొనడం [illegible] వారికి యిబ్బందులు [illegible] ప్రభుత్వము ఫ్యాక్టరీ పట్టుపట్ల విడుమైళ్ళలోని రైతులకు ప్రధాన అవకాశం యిచ్చి వెంటనే తోడ్పడ కోరుతున్నాను.

శ్రీ తంగిరాల కృష్ణానంద తిలక్
కార్యదర్శి, ఆంధ్ర రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘం.

* * *

ఆర్యా, ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్రా యూనివర్సిటీ, డిగ్రీ పొందిన సెకండరీ గ్రేడు టీచర్లు బి.ఇడి. పరీక్షకు ప్రైవేటుగా చదువుటకు అనుమతి నిచ్చుటకు ప్రభుత్వం నిశ్చయించిందని ప్రకటించారు. ఈ నిశ్చయమును వినుటకు ఉపాధ్యాయులకును తరగతిగదిని నడుపుటకు విద్యాదము. గడచిన సంవత్సరము వరకు ఉండిన మూడు నెలల కోర్సును గూడ తీసివైచి పూర్తి సంవత్సరము బి.ఇడి. ట్రైనింగు పొందుమనుటలోని అంతర్యము కష్టపడి చదివి అభివృద్ధికి రాగోరు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులను నిరుత్సాహ పరచుటయే. సాక్షి రూ. 65+24 జీతము పోగొట్టుకొని సెలవు పెట్టారు, రాజమండ్రి వంటి పట్టణములలో కనీసము రూ 50 ఖర్చు పెట్టుకుని ఉపాధ్యాయుడు బి.ఇడి. పూర్తిచేయుటకు కనీసము 1500 రూపాయలు వెచ్చించ వలసిన వాడగుచున్నాడు. బి. ఏ. పరీక్షను పూర్తి చేయగలిగిన వ్యక్తి బి. ఇడి. పరీక్షకు చదువజాలడనుట హాస్యాస్పదము. ఇక బోధనా విషయమై ప్రస్తుతము ట్రైనింగు కాలేజీలను గమనించిన తెలియగలదు. పై సదవారించిన మొత్తమును ఖర్చుపెట్టగలుగుట పామాన్యమయిన ఉపాధ్యాయునకు సాధ్యమగు విషయమును ప్రభుత్వ మేమైనా ఆలోచించినదా? ఎట్టయినను ప్రస్తుతము ఆంధ్రా యూనివర్సిటీ వారు ఉదారముగా ప్రవర్తించి ఈ విషయమై సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు వసతి కల్పించుటచే వందనీయులు. ఈ విషయమై సత్వరమున ప్రకటన కొరకు (అవును కొదను తిరస్కరణలు జరుగుచున్నందున) 1957 మార్చి పరీక్షలు నుండియే ఉపాధ్యాయులకు [illegible] సౌకర్యములను పొందునట్లు [illegible] యుట ధర్మము. మూడు నెలల కోర్సు [illegible] చేసిన తరువాత కాలేజీలలో చేరి [illegible] బి. ట్రైనింగు పొందుచున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుల నింతటితో ఈ వ్యయ ప్రయాసలనుండి [illegible] టకు ప్రభుత్వము చర్యను తీసికొనవలసినదిగా విజ్ఞప్తి.

జి. ఆంజనేయులు.

విద్యార్థుల సగటు హాజరు సంఖ్య

ఆర్యా, ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలలో ఉపాధ్యాయులకుండవలసిన విద్యార్థుల సరాసరి హాజరును పెంచుతూ ప్రభుత్వం ఉత్తరువులు పంపింది. అక్టోబరు 1 వ తేదీనుండి అమలుజరుపవ నిశ్చయించింది. అందువల్ల వచ్చే ప్రమాదాన్ని ఆంధ్రప్రభుత్వం సుర్తించక చేసిందో? లేక ప్రాథమిక విద్య లో ప్రధానమార్పు తేదలచివేసిందో? బోధపడడంలేదు. ఒకమార్పు తీసుకొనివచ్చే ముందు దాని బాగోగులు తీవ్రంగా పరిశీలించాలని అందరూ అంగీకరించిన విషయమే. విద్యావిధానంలో తెచ్చే మార్పులలో ముఖ్యంగా ఆలోచించాలి కూడా.

హాజరుసంఖ్య పెంపుదల

ప్రస్తుతం ప్రభుత్వ మార్పువలన విద్యార్థుల సగటుహాజరు యీ క్రింది విధంగా పెరుగుతుంది.

ఉపాధ్యాయుల సంఖ్య	ఇప్పుడున్న సరాసరి హాజరు	పెంపుదల తర్వాత హాజరు
1	20	25
2	30	40
3	50	65
5	90	115
8	150	190
10	190	240

పీటిపిబటి ప్రతి పదిమందికి ముగ్గురు ఉపాధ్యాయులు నిరుద్యోగులవుతారని తేలుతుంది.

ఇప్పుడు 25 మంది ఒక ఉపాధ్యాయునికి సరాసరి హాజరుండాలని నిర్ణయించారంటే గ్రాంటు ఇవ్వడానికి మాత్రమే. అయితే అసలు తరగతిలో 30, 35 మంది ఉన్నప్పుడుగాని ఆయా ప్రాంత పరిస్థితులలో యీ సరాసరి హాజరురాదు. అంటే ప్రతిఉపాధ్యాయుని 35 మంది పిల్లలకు విద్యాబోధ చేయమని నిర్ణయించుకున్నారు. యిది ప్రాథమిక పాఠశాలలలో సాధ్యమౌతే 35 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడు తన ధర్మం నెరవేర్చగలడా? అని ఆలోచించాలి. ఒకవైపు విద్యాస్థాయి తగ్గిపోతున్నదని గగ్గోలు పెట్టుతున్న పెద్దలే, అందులో ప్రభుత్వంలో నున్నవారే యీ విషయం ఆలోచించకుండా చేయడం శోచనీయం.

ప్రభుత్వం ఒకమార్పు తీసుకు రాదలచినప్పుడు అందుకు సంబంధించిన ప్రతివారి అభిప్రాయం ముఖ్యంగా అందులో అనుభవమున్నవారి అభిప్రాయం తీసుకొనడం అవసరం. కాని ఇది జరుగలేదు.

ప్రస్తుతం ఉపాధ్యాయుల ఆర్థికస్థితి దక్కబరచినప్పుడే విద్యాబోధ సరిగా చేయగలుగుతారని గుర్తించి జీతాల పెంపుదలకు అందరూ ముందుకు వచ్చేటప్పటికి ఆంధ్రప్రభుత్వం హాజరు సమస్యను ముందుకు తీసుకువచ్చి వారి దృష్టిని ప్రక్కకు మరల్చ పూనుకున్నట్లు తోస్తున్నది. గాన జీతాల పెంపుదల సమస్య, హాజరు సంఖ్య తగింపు సమస్యలు రెండూ ప్రధానమైనవే. ఈ రెండుసమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు ఆందోళన సాగించాలి.

చెన్నుబోటి లక్ష్మయ్య,
రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు.

మరమగ్గాలను ప్రవేశపెట్టనందున కృతజ్ఞత

కర్నూలు ఆగస్టు 20: మరమగ్గాలను ప్రవేశపెట్టకుండా ఉండడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ చేనేత కాంగ్రెస్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్య యీ ప్రకటన చేశారు.

"చేనేత రంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్టడం వల్ల చేనేత పారిశ్రామికులలో యేర్పడగల తీవ్ర నిరుద్యోగాన్ని గూర్చి రాష్ట్ర చేనేత కాంగ్రెస్ వాయకులు ఈ నెల 17వ తేదీన ముఖ్య మంత్రిని కలుసుకుని అందజేసిన విజ్ఞప్తి ఫలితంగా రాష్ట్రంలో మరమగ్గాలను ఆపుచేయ నంగీకరించినందుకు చేనేత పారిశ్రామికు లందరూ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియ జేయవలసి ఉన్నది. కాని ఇంతి మాత్రము చేత చేనేతలంలో మరమగ్గాల ప్రవేశపు ఉత్తరువు రద్దు కాలేదు. రాష్ట్రచేనేత కాంగ్రెస్ ఆశించినట్లు అన్ని అనుబంధ సంఘాలు, సహకార సంఘాలు కూడా వెంటనే కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ అధ్యక్షునికి తంతులనిచ్చి కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు ఉపసంహరించేటట్లుగా ఆందోళన సాగించాలని కోరుతున్నాను."

రాజమండ్రి ప్రజాపార్టీ సమావేశం

రాజమండ్రి, ఆగస్టు 20: పట్టణ ప్రజాపార్టీ కార్యవర్గం శ్రీ వి. వి. ఆర్. దీక్షితులు అధ్యక్షతన మొన్న సమావేశమైనది. శ్రీ అరవేటి లక్ష్మయ్య పురపాలన ఎన్నికలను సమీక్షించారు. శ్రీపాద పట్టాభి రామారావు, ఇల్లాపు అప్పలస్వామి, ఇమండి శ్రీరాములు, ఖత్రిన అచ్యుతరామయ్య గారలు పార్టీ అభివృద్ధికి సలహాలిచ్చారు.

రాష్ట్రపార్టీ అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డిని అభినందించారు. 1 వ వార్డులో నిలిచి వున్న వీరును లోడించడంలో సహాయపడాలని పురపాలక అధికారులను కోరుతూ తీర్మానించారు.

యం. బి లో ప్రవేశం

విద్యార్థిని దరఖాస్తు

కాకినాడ, ఆగస్టు 26: యం. బి. బి. యస్. కోర్సులో ప్రవేశానికి అభ్యర్థుల నిర్ణయంకోసం ప్రభుత్వం నియమించిన సంఘం చేసిన నిర్ణయాలను రద్దుచేయాలని కోరుతూ కుమారి ఎర్రమిల్లి పద్మావతి అనే బి. యస్. సి. విద్యార్థిని దాఖలుచేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ యస్. డి. కృష్ణారావు స్వీకరించారు.

ఈ ఏడాది జరిగిన అభ్యర్థులనిర్ణయం అక్రమమనీ, రాజ్యాంగ వ్యతిరేకమనీ వీరి వాదన. 52 మంది విద్యార్థినులను చేర్చుకోవలసి వుండగా 44 మంది చేర్చుకొన్నారని, నిర్ణయ విధానానికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనలు కూడా సవ్యంగా లేవనీ, దరఖాస్తులో వివరించారు.

పట్టాభిపురం మహిళా మండలి

గుంటూరు, ఆగస్టు 21: పట్టాభిపురం ఆంధ్ర మహిళామండలి వార్షికోత్సవం మొన్నటి రోజున శ్రీమతి యస్. డి. కృష్ణమరావు అధ్యక్షతన జరిగింది. ఆటలూ, సంగీతం, పట్టు, విచిత్ర వేషధారణ మొదలైన వాటి పోటీలు జరిగాయి.

గెలుపొందిన వారికి శ్రీమతి చంద్రారెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీమతి కందాపాపాయమ్మ "లక్కీ డిప్"పు ప్రారంభం చేశారు.

సంగీతంలో: కుమారి పద్మ, కుమారి లీలాలక్ష్మి, శ్రీమతి జె. లీలావతి కృష్ణశర్మ, కుట్టుపనిలో: శ్రీమతులు జి. నాగలక్ష్మి, శిష్టంతిల వెంకటపతి రాజు, రత్నం కృష్ణరావు, కుమారి జి. సుశీల, వ్యాసరచన పోటీలో: శ్రీమతి జానకి సీతారామారావు, కుమారి వి. ఉమ, పద్యగానంలో: శ్రీమతి పి. చంద్రమతి కుమారి లీలా కృష్ణవేణి, కుమారి లీలాలక్ష్మి, విచిత్ర వేషధారణ పోటీలో: శ్రీమతి లీలావతి కృష్ణశర్మ బహుమతులు పొందారు.

అనంతపురం హిందీ ప్రేమీ మండలి

అనంతపురం, ఆగస్టు 20: హిందీ విశారద విద్యాలయం, హిందీ ప్రేమీ మండలి నిన్న స్థానిక సంస్థల మంత్రి శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షతన వార్షికోత్సవం జరుపుకున్నాయి. కాపర సభ ఉపాధ్యక్షుడు శ్రీ కల్లూరు సుబ్బారావు సభను ప్రారంభించారు.

మండలి కార్యదర్శి శ్రీ పి. శేషాచార్యులు గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు శ్రీ చంద్రభట్టు అప్పన్నశాస్త్రి సంస్థ ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను వివరించారు.

శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య విద్యార్థులకు ప్రమాణ పత్రాలు పంచారు.

శ్రీ రామచంద్రరావు, సూరదాసు మొదలైన భక్తులు రచించిన హిందీ గేయాలను గానం చేశారు.

చీరాలలో గ్యాంగు కూలీల సమ్మె సమాప్తి

చీరాల, ఆగస్టు 28: చీరాల నుంచి వేటపాలెం వరకు ప్రస్తుతం నిర్మిస్తున్న బంటరైలు మార్గం పనిలో నియోగింపబడిన తాత్కాలిక గ్యాంగ్ కూలీలు గత 8 రోజులనుండి పనిలోకి రాకుండా గైరు హాజరైనారు. దక్షిణ రైల్వేకు చెందిన వర్క్స్ ఏక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జె. హారిస్ మద్రాసు నుంచి యిక్కడకు వచ్చి కార్మికులందరిని యీ సాయంకాలము చీరాల రైల్వే స్టేషన్ ప్లాటుఫారం మీద సమావేశ పరచి వచ్చేవారం కార్మికుల తరపున కె. జోసెఫ్, రైల్వే కార్మికులకు ప్రస్తుతం యిస్తున్న కూలీ చాలదని ఖాయిపు కార్మికులకు యిస్తున్నట్లుగనే తాత్కాలిక గ్యాంగ్ కూలీలకు కూడ మనిషి 1కి నెల 1కి ప్రస్తుతం యిస్తున్న కూలీ రు 35/-లకు బదులు రు 70లు యివ్వాలని కోరారు. ఒక రైల్వే ఉద్యోగి గ్యాంగుమన్‌లు అక్రమముగా పనిలో నుండి నిలిచి పోవుట వలన కలుగు అవస్థలను వివరించారు. అంతట హారిస్ పనివారల కోర్కెలను పై అధికారులకు తెలియపరచెదనని హామీయిస్తూ రేపు ఉదయం నుండి పనిలోనికి చేరమని చెప్పారు. అందుకు కార్మికులందరు ఒప్పుకొన్నారు.

యువకర్షక సమితి ఉపసంఘాలు

గుంటూరు, ఆగస్టు 19: ఆంధ్రప్రదేశ్ యువకర్షక సమితి కార్యవర్గం యీ నెల 15 వ శ్రీ దరువూరి వీరయ్య అధ్యక్షతన సమావేశమై అఖిల భారతీయ యువకర్షక సమితి ప్రథమ మహాసభను విజయవాడలో నవంబరు 7 వ జరిపేందుకు దరువూరి వీరయ్య, వి. వి. రమణ జి. ఉమామహేశ్వరరావులతో ఒక సంఘం నియమించారు. రాష్ట్ర సమితి నిబంధనావళి రూపొందించేందుకు ఆర్. వి. సుబ్బారావు, జి. ఆర్. సుబ్బరాయన్, దరువూరి వీరయ్యలతో ఒక సంఘం నియమించారు.

విదేశాలకు ప్రతినిధులను పంపేటప్పుడు యీ సమితికి ప్రాతినిధ్యం యివ్వాలని కోరుతూ తీర్మానించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల కార్యవర్గాల నామోదిస్తూ తతిమా జిల్లాలకు సమావేశకర్తలను నియమించారు.



తెనాలితాలూకా ఎడ్లపల్లి గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కూలి రాజకీయ పాఠశాల: శ్రోతలు గుంటూరు కాపయ్య, కొరటాల సత్యనారాయణ, కొల్లా వెంకయ్యగార్లు యిందులో పాల్గొన్నారు.

రాష్ట్రాల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

'దేశపురోగమనంలో మైలురాయి'

న్యూఢిల్లీ, ఆగస్టు 25: రాజ్యపథ, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లు మహర్షధ్వనాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించింది. దేశీయాంగ మంత్రి పండితపంత్, యీ బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడుతూ, భారతదేశం ఆదర్శ రాజ్యపథం వెంట సాగిస్తున్న పురోగమనంలో యీ చర్య మరొక మైలురాయి వంటిదని అన్నారు.

స్వాతంత్ర్య సిద్ధి పిమ్మట యింతవివాదాత్మకమైన శాసననిర్మాణం జరగలేదు. పార్లమెంటు ఉభయ సభలు యీ బిల్లును నెలరోజులకుపైగా చర్చించాయి. రాష్ట్రపతి ఆమోదం లభించిన తరవాత యిది చట్టం అవుతుంది.

నూతన రాష్ట్రాలను నిర్దేశించే భారత దేశపటావిష్కరణ సెప్టెంబరు రెండవ వారానికల్లా పూర్తి అవుతుంది. ఈలోగా రాజ్యాంగం (తొమ్మిదవ సవరణ) బిల్లు, బీహార్, పశ్చిమ బెంగాల్ (ప్రాంతాల బదిలీ) బిల్లు ఆమోదం పొందవలసి ఉన్నవి.

ఆంధ్రకు లెజిస్లేటివ్ కౌన్సిల్

లెజిస్లేటివ్ కౌన్సిళ్లకు సంబంధించిన క్లాజు చర్చకు వచ్చినపుడు, ఆంధ్రకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు కావటానికి ఒక కొత్త క్లాజును ఉటంకించాలని కోరుతూ శ్రీ అక్బర్ అలీఖాన్ (కాంగ్రెస్ - హైదరాబాదు) ఒక సవరణను ప్రతిపాదించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (కాంగ్రెస్ - ఆంధ్ర) యీ ప్రతిపాదనను బలపరిచారు. శ్రీ వి. కె. భాగే (డెమొక్రాట్ - హైదరాబాదు) మాట్లాడుతూ, ప్రస్తుత ఆంధ్ర శాసన సభ రాజ్యాంగంలోని 169 వ మూలానికి అనుగుణంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్మాణం కావాలని తీర్మానించటం వల్ల యీ సవరణను ఆమోదించటంలో రాజ్యాంగ విషయకమైన ప్రతిబంధకం ఏదీ ఉండటానికి అవకాశం లేదని చెప్పారు.

తరవాత దేశీయాంగ వ్యవహారాల మంత్రి శ్రీ బి. యన్. దాతార్ యీ సవరణను ప్రతిఘటిస్తూ, హైదరాబాదు, ఆంధ్ర శాసనసభలు ఆ విధంగా తీర్మానించినప్పటికీ "ఆంధ్రప్రదేశ్" శాసనసభ ఆమోదించే తీర్మానానికి లోబడి వుంటాయని అన్నారు. అయితే యీ సవరణను ప్రతిపాదించిన సభ్యుని ఆశయంపట్ల శ్రీ దాతార్ సానుభూతి ప్రకటించారు.

తరవాత శ్రీ అక్బర్ అలీఖాన్ తమ సవరణను ఉపసంహరించుకున్నారు.

హైకోర్టుల స్థాపన, ధనాన్ని వినియోగించేందుకు అధికారం, ఆస్తి, ఆప్పుల విభజన, ఉద్యోగుల నియామకాలకు సంబంధించిన 97 అంశాలను సూక్ష్మంగా చర్చించి తరవాత సభ ఆమోదించింది. వీటిలో కొన్నిటిని ప్రతిఘటిస్తూ వచ్చిన సవరణలను సభ నిరాకరించింది.

ద్వీప సముదాయానికి ప్రత్యేక స్థానం

అమీండీ దీవులు, లక్షద్వీపాలు, మినకాయ్ దీవులకు సమష్టిగా లోక్‌సభలో ఒక స్థానాన్ని ప్రత్యేకించాలని జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ తెచ్చిన సవరణను సభ నిరాకరించింది.

బొంబాయి ద్విభాషా రాష్ట్రంపై చర్చ

బొంబాయి ద్విభాషారాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన అంశంపై చర్చ జరిగినపుడు సభలో తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి.

పండిత పంత్ గుజరాత్ ప్రజలకు ప్రత్యేకంగా ఒక విజ్ఞప్తి చేస్తూ యిలా చెప్పారు. "మా కందరకూ గుజరాత్ పట్ల భక్తి ప్రపత్తులు ఉన్నాయి. వ్యక్తిగతంగాను, సమష్టిగాను మాకు పాధ్యమైనంతవరకు గుజరాత్‌కు సేవ చేయాలని మేము సంకల్పిస్తున్నాము. ఈ ప్రణాళికను జయప్రదం చేయవలసినదిగా గుజరాత్‌లోని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రతిపాదన అంతా పూర్తవంగా లేకపోయినప్పటికీ, కొందరు గుజరాత్ ప్రతినిధుల అభ్యర్థనను పురస్కరించుకొని, పార్లమెంటు త్యాగం చేయటానికి అంగీకరించింది.

"గుజరాత్, మహాత్మాగాంధీ జన్మభూమి అనే విషయం మనల నందరను ఉత్తేజ పరుస్తుంది."

తరవాత శ్రీ హెచ్. యన్. కుంజ్రూ ప్రసంగిస్తూ, బొంబాయి అంశంపై మంత్రివర్గంతూడా ఎలాంటి నిర్ణయానికి రాలేదని పండిత పంత్ ప్రకటనవల్ల స్పష్టపడిందన్నారు. బొంబాయి నగరాన్ని కేంద్రపాలితంగా గాని, లేక నగర రాష్ట్రంగా గాని రూపొందించే అంశాన్ని పీరు నిర్ణయించలేదని శ్రీ కుంజ్రూ చెప్పారు.

మంత్రివర్గం ఏవిధంగా వ్యవహరించినప్పటికీ అంతా సవ్యంగానే జరిపిందని దేశీయాంగ మంత్రి మరీ మరీ చెప్పారు.

బిల్లును ఆమోదించిన తరువాత సరిహద్దు వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ఒక సంస్థను నియమించాలని శ్రీ చెన్నారెడ్డి (కాంగ్రెస్ - హైదరాబాదు) కోరారు.

బొంబాయి ద్విభాషా రాష్ట్రంలో విదర్భనుగూడా చేర్చవలసినదిగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సూచించి ఉండవలసిందని వచ్చిన విమర్శలకు సమాధానం చెప్తూ డాక్టరు కుంజ్రూ యిలా అన్నారు: "బొంబాయికి ప్రత్యేక ప్రతిపత్తి ఉండరాదని సంఘం చెప్పింది. ఈవిధంగా నిర్ణయించిన తరవాత బొంబాయినగరం విషయంలో రెండే మార్గాంతరాలు ఉండిపోయాయి. ఏకభాషా రాష్ట్రనిర్మాణం జరిగేపక్షంలో బొంబాయినగరం మహారాష్ట్రకు పోవలసి ఉంటుంది. ఇది అంగీకారం కానియెడల ద్విభాషా రాష్ట్రనిర్మాణాన్ని సంఘం సిఫార్సు చేసింది. ప్రభుత్వం, సంఘం సిఫార్సును త్రోసి రాజన్న తరువాత మొదటి మూడవదను ఆమోదించి ఉండవలసింది.

"విదర్భ ఆర్థికంగా స్వయంపోషకం కావటంవల్ల సంఘం ఆ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా సిఫార్సు చేసింది."

చర్చకు సమాధానంచెప్తూ పండిత పంత్ యిలా చెప్పారు. "దేశం సిరి సంపదలతో తులతూగుతూ పురోగమించటానికి అనువైన పరిస్థితులను సాధించటంలో మనం కృతకృత్యులమైనాము.

"బొంబాయి ద్విభాషారాష్ట్ర పథకం ఆదర్శవంతమైన పరిష్కారమార్గం. "నూటికి 99 మంది దీన్ని మిక్కిలి సముచితమైనదిగా భావిస్తున్నారు.

"పార్లమెంటు నిర్ణయాన్ని ఆమోదించవలసినదిగా గుజరాత్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను."

సరిహద్దు వివాదాలు

"దేశం యథాస్థితికి వచ్చి మనం పడుటబడిన పిమ్మట యీ సరిహద్దు సమస్యలు అవే పరిష్కారం అవుతాయి. ఏ అంశాన్నైనా ప్రత్యేకంగా పరిష్కరించవలసి వచ్చినప్పుడు ప్రభుత్వం తప్పక పరిశీలించి చేతనైన సహాయం చేస్తుంది.

"రాష్ట్రాల ముఖ్యపట్నాలుగా ఉంటూఉన్న పగిరాలు, పట్నాలు రాష్ట్రపునర్నిర్మాణం జరిగిన తరవాతగూడా యథాతథంగానే ఉంటాయి. వాటి ప్రాధాన్యం ఎన్నడూ లోపించదు. ఈ సందర్భంలో నాగపూర్ను ప్రత్యేకంగా పరిశీలించవలసి వస్తే అవసరం ఉన్నది.

కడపలో బాలబడుల విన్యాసాలు

కడప, ఆగస్టు 22: — బాలభటులు, గైడ్లు విద్యాశాఖకు చీఫ్ కమిషనరు శ్రీ యం. పి. పాయ్ నిన్న ప్రారంభించారు. పతాకం ఎగురవేసి వందనం స్వీకరించారు.

శ్రీ సత్యనారాయణ పట్నాయక్ స్వాగతమిస్తూ బాలభటోద్యమం ఇక్కడ ఎలా వృద్ధిచెందుతున్నదీ తెలిపారు. 58 స్కౌట్లుమాస్టరుకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పడించారు. ఈ యేడాది 8 శిక్షణకేంద్రాలు తెరువనున్నట్లు వివరించారు. ఈ జిల్లాకు ఒక కబ్ మాస్టర్ శిక్షణకేంద్రం నెలకొల్పాలని కోరారు.

శ్రీమతి సారాయణరావు బహుమతులు పంచారు.

సహాయసంస్థ ఏర్పాటు సమస్యలను చర్చించటానికి ఆంధ్రరాష్ట్ర మత్స్యశాఖ పలహా సంఘ సమావేశం యీనెల 31 న ఆంధ్ర రివిన్యూబోర్డు కార్యాలయంలో వ్యవసాయ మత్స్యశాఖల డైరెక్టరు శ్రీ ఐ. జే. నాయుడు అధ్యక్షతను జరుగుతుంది.

మత్స్యశాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యాలను ఈ సమావేశంలో చర్చిస్తారు. మత్స్యశాఖ యింతవరకు నిర్వహించిన పనులను కూడా పరిశీలిస్తారు.

వెనుకపడిన దేశాలకు వైజ్ఞానిక సంస్థ తోడ్పాటు

వివిధ ప్రాంతాలలో భారతీయ నిపుణుల సహాయాలు

ఢిల్లీ, ఆగస్టు 27: పయాంలో దేవాలయ ప్రాంగణంలో పనిచేసే చిన్న పాఠశాల కావివ్వండి, భారతదేశంలో ఇంజనీరింగు కళాశాలలో ఒక తరగతి కావివ్వండి, ఇండోనీషియాలో వైజ్ఞానిక పరిశోధనాలయం కావివ్వండి, ఆఫ్‌గనిస్తాన్‌లోని ఒక పర్వత ప్రాంత గ్రామం కావివ్వండి, ఫిలిప్పీన్స్‌లోని పల్లెటూరి వీధి బడి కావివ్వండి, లంకలో అడవులను కొట్టి కొత్తగా పొలంలోకి తెస్తున్న ప్రాంతాలు కావివ్వండి యీ అన్ని చోట్లా ప్రపంచ విజ్ఞాన సమితి వైజ్ఞానిక, సాంకేతిక సహకారాన్ని అందజేస్తూ ఉంది. ప్రపంచ వైజ్ఞానిక సమితి అంటే యూనెస్కోలో ఒక మూల తన కార్యాలయాన్ని నెలకొల్పుతున్న అంతర్జాతీయ సంస్థ అనుకోరాదు. కాని పైన పేర్కొన్న ప్రాంతాలలో మాత్రం ప్రపంచ వైజ్ఞానిక సంస్థ ఆర్థికాభ్యుదయ సాధనకు ఆసియా దేశాలలో సాగిస్తున్న కృషిలోనివి గోచరమౌతుంది. ఈ విధంగా 12 ఆసియా దేశాలలో ఆర్థికాభ్యుదయ సాధనకు మిత్ర రాజ్య సమితి తలపెట్టిన కార్యక్రమం కింద ప్రపంచ వైజ్ఞానిక సమితి పంపిన ఇంజనీర్లు, విజ్ఞానులూ, విద్యా వేత్తలూ లభిస్తారు.

ఈ ఏడాది ప్రారంభంలో 46 దేశాలకు 184 మంది వైజ్ఞానికులను ప్రపంచ వైజ్ఞానిక సమితి పంపించింది. అందులో 48 మంది ఆసియా దేశాలలో పని చేస్తున్నారు. 1956 సంవత్సరాంతానికి ప్రపంచం మొత్తంమీద వైజ్ఞానిక సమితి కార్యకర్తల సంఖ్య 800 వరకు పెరగగలదు. అవారకు ఆసియా దేశాలలో కూడా ఈ సాంకేతిక నిపుణుల సంఖ్య హెచ్చుతుంది. అంతర్జాతీయ సంస్థల నుంచి లభించగల సాంకేతిక సహాయం ఆసియాలో ఉన్నంతి హెచ్చుగా [illegible]

ప్రస్తుతం ప్రపంచంలో [illegible] లభించడం లేదు. ఆసియా దేశాలు స్వాతంత్ర్యపథంలో ఇప్పుడిప్పుడే [illegible] ఎత్తిన కొత్త దేశాలే అయినప్పటికీ వాటినిపట్టిపీడిస్తున్న సమస్యలుమాత్రం తరతరాలవాటివి. కానీ విదేశాలకు [illegible] వాటికి లభించే యీ సహాయం చేమరుగున నిల్చి బంధంగా జరగాలి. విజ్ఞానికి మిత్రరాజ్యసమితి తలపెట్టిన పాంతీక సహాయ కార్యక్రమం ఇలాంటిది. దీనిప్రకారం సహాయాన్ని స్వీకరించే దేశం. అంతి హెచ్చుగా కాకపోయినప్పటికీ సరిసమానంగా అయినా [illegible] లను భరించవలసి ఉంటుంది.

ప్రపంచ వైజ్ఞానికసంస్థ [illegible] అయిదేళ్లుగా విద్యా వైజ్ఞానిక రంగాలలో జరుగుతూ నిర్వహించవలసిన కార్యకలాపాలకోసం [illegible] నిర్వహిస్తోంది. విద్యారంగంలో, వైజ్ఞానిక రంగంలో దీర్ఘకాలం కృషిచేస్తే తప్ప వెన్వెంటనే ఫలితాలు నిర్దిష్టమవ్వని ఆర్థిక పాంఘికాభివృద్ధి, యీ రెండు రంగాలలో చేసే కృషిమీదనే ఆధారపడి ఉంటుంది.

జీవనప్రమాణాలను అభివృద్ధిచేయాలంటే ముఖ్యంగా వనరులను [illegible] వ్యాప్తిపంపచేయడం అవసరమని గుర్తించి ప్రపంచ వైజ్ఞానికసంస్థ [illegible] పదిక విద్యారంగంలో పాంతీక సహాయం అందజేయడానికి పూనుకున్నది.

ప్రాథమిక, మాధ్యమిక విద్య, [illegible] విద్య, ఉపా

మొరార్జీ ఉపవాసం

(1వ పేజీ 3వ కాలం తరువాయి)

సంబల్ల, గ[illegible] కూడ కలిగిన అభిప్రాయ భేదాలు మ[illegible] కాయనే భావిస్తు న్నాను.

మొరార్జీ ప్రసంగానికి అవరోధాలు ఉండవు

బొంబాయి ద్విభాషా రాష్ట్రాన్ని నిర్మాణంపై చేసిన ప్రసంగానికి ఎలాంటి అవరోధం కల్పించనని విద్యార్థి సమితి నిన్న రాత్రి ముఖ్యమంత్రికి వాగ్దానం చేసినట్లు ప్రకటించింది. గత ఆదివారం నాడు శ్రీ మొరార్జీ దేశాయ్ పట్టుడ పలచిన ఘటికు ప్రజలు ఎవ్వరూ హాజరు కారాదనీ, ఎవరి ఇళ్ళలో వారే కుండి పోవాలనీ ఈ సమితి విజ్ఞప్తి ఫలితంగా ఆదాడు బహిరంగ సభ జరగలేదు తిరిగి నగరంలో ప్రశాంత వాతావరణాన్నికలుగచేసి, మొరార్జీ ప్రసంగించడానికి వీలుగా కాంగ్రెసు నాయకులకు హామీనిచ్చిన బొంబాయి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ దివతియా, సుహానుజరాత్ పరిషత్ అధ్యక్షుడు శ్రీ హిమత్ లాల్ కుక్లా, మాజీ మేయరు చిమభాయ్ చిమల్ లాల్, శాసనసభ్యుడు శ్రీ కైకృష్ణ ప్రభృతులు ఉన్నారు.

పురప్రముఖుల విజ్ఞప్తి

శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రసంగాన్ని శాంతియుతంగా వినవలసిందిగా నగర ప్రజలను కోరుతూ 80 మంది ప్రముఖులు ఒక విజ్ఞప్తిచేశారు. వీరు రెండు రోజులుగా శ్రీ ఛేజర్, శ్రీ పాటిల్ ప్రభృతులతో చర్చలు జరిపారు. ఈ ప్రకటనకు ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ మోదం తెలిపారు. భయభ్రాంతులు కలుగకుండా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియచేయడానికి ప్రతి వారికీ హక్కు ఉందనీ, ఇందుకు అల్లర్లు చేయవలసిన పనిలేదనీ, ప్రజాస్వామ్య పద్ధతులను మీరినప్పుడు ప్రభుత్వం ఇష్టంఉన్నా, లేకపోయినా, కొన్ని కఠిన చర్యలను తీసుకోవలసి వస్తుందనీ, ప్రజలు తమబాధ్యతలను తెలిసికొనే టట్లు చేయడానికే శ్రీ మొరార్జీ నిరసన వ్రతం చేస్తున్నారనీ, దీనిని ప్రజలంతా గుర్తించి ప్రజాస్వామ్య పాంప్రదాయాల కనుగుణంగా వ్యవహరించాలనీ వీరు కోరారు.

ద్విభాషా రాష్ట్రానికి తెలుగువారికి సంబంధం లేదు

గుజరాత్ లో చెలరేగిన హింసాత్మక కార్యక్రమాల నుంచి గుణపాఠాన్ని నేర్చుకోవలసిందిగా శ్రీ మొరార్జీ దేశాయ్ [illegible] న్నట్లు ఆయనతో సరిపడక తిర్చలలో తేలిందనీ, ప్రజలు బాధ్యతలను తెలిసికొని వ్యవహరించడానికి ఆయన నిరశనవ్రతం చేస్తున్నారనీ అంటేకాని బొంబాయి ద్విభాషా రాష్ట్రం ఏర్పాటుకూ, ఈదీక్షకూ సంబంధం లేదనీ, ఇందువల్ల శ్రీ మొరార్జీ ప్రసంగాన్ని శాంతియుతంగా వినవలసిందనీ వీరు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఉపవాస విరమణ విషయంలో శ్రీ మొరార్జీ ఈ రాత్రికి తుదినిర్ణయానికి వస్తారని భావిస్తున్నారు.

బొంబాయి వ్యాపారస్తుల విజ్ఞప్తి

ప్రముఖులు కె. ఆర్. డి. తాతా, కస్తూరిదాస్ కిలాచంద్, సి. హెచ్. భాభా, పురుషోత్తం దాస్ ఠాకూర్ దాస్, జోహోమోహమ్మదీ, వైద్యా మొదలగు 18 మంది ప్రముఖ బొంబాయి పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు అహమ్మదాబాదు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ, సర్దార్ పటేల్ ప్రభృతులతో పాల్గొన్న శ్రీ మొరార్జీపై ప్రజలు విశ్వాసం ఉంచాలనీ, గుజరాత్ లో కలిగిన పరిస్థితికి ప్రముఖ గుజరాత్ పుత్రుడు ప్రాణాలు గోల్పోవడానికి కూడా సిద్ధం కావలసిందనీ, ఇలాంటి పరిస్థితి రాకుండా ప్రజలు చూడాలనీ వీరు అభ్యర్థించారు.

ఉపవాసానికి నిరసనగా ఉపవాసం

శ్రీ మొరార్జీ దేశాయ్ చేస్తున్న ఉపవాస వ్రతానికి నిరసనగా పన్నెండు మంది విద్యార్థులు కాంగ్రెసు భవనం ఎదుట నిరాహారంగా నిన్న రాత్రినుంచీ ఉపవాసం ప్రారంభించారు. శ్రీ మొరార్జీ ఉపవాసానికి చెప్పిన కారణమే ప్రజాస్వామ్య విరుద్ధమనీ, తన సభకు వచ్చి, తనమాట వినాలని ముఖ్యమంత్రి ప్రజలను బలవంతం చేస్తున్నారనీ, అందుకు నిరసనగా ఈ వ్రతం ప్రారంభిస్తున్నామనీ వీరు తెలిపారు. శ్రీ మొరార్జీ విరమించిన తక్షణమే తామూ ఉపవాసం మానివేస్తామని కూడా వీరు అన్నారు.

ఉపవాసం చేసేవానిపై ఆత్మహత్యా నేరం

ఢిల్లీలో పార్లమెంటు భవనం ఎదుట గత బుధవారంనుంచీ నిరశన వ్రతం చేస్తున్న అహమ్మదాబాదు నగర హిందూమహాసభ కార్యదర్శి శ్రీ ఇంద్రప్రసాద్ పాఖీయాను బాలికలు అరెస్టు చేసి, ఆయనపై భారత శిక్షాస్మృతి 309 వ నిబంధన ప్రకారం ఆత్మహత్యా ప్రయత్నం చేస్తున్నారని కేసు పెట్టారు. ఈ నెలాఖరువరకూ నిర్బంధంలో ఉంచమని మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశాడు.

నాసర్‌కు భారత ప్రతిపాదనలు

(1వ పేజీ 4వ కాలం తరువాయి)

సమస్యా పరిష్కారానికి స్వేయిన ఒక పథకాన్ని సూచించిందని, ఆపథకం ప్రాతిపదికగా చర్చలు మొదలు పెట్టడానికి తనకు అభ్యంతరములేదని శ్రీ నాసర్ అన్నారని 'ఆర్థికి బో' అనే మాస్కోడ్ పత్రిక వ్రాస్తున్నది. ఇది ఛాంబర్లిన్ పార్టీ పత్రిక దినప్రతిని బట్టి సూయజ్ కాలువ యాజమాన్య సంఘాన్ని ఈజిప్టే నియమించవచ్చు. కాని ఆసంఘంలోకి ఈ కాలువను వాడుకుంటున్న దేశాలప్రతినిధులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలి ఈపద్ధతిని ఆలోచిస్తానని శ్రీ నాసర్ అన్నారట.

డలెస్ అనలు

ఈజిప్టు తన ప్రతిపాదనను జాగ్రత్తగా ఆలోచించి సమితి ధర్మప్రణాళిక విధిసున్న శాంతికి దోహదం చేస్తుందని, లండన్ సభలో అంతమంది చెప్పిన భావాలను గమనిస్తుందని తాను ఆశిస్తున్నానని లండన్ నుంచి వాషింగ్టన్‌కు రాగానే శ్రీ జాన్ ఫాస్టర్ డలెస్ ఒక ప్రకటన చేశారు. అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు ప్రస్తుతం కాలిఫోర్నియాలో వున్నారు. ఆయనతో డలెస్ లండన్ సభను గురించి టెలిఫోనులో మాట్లాడారు.

మెంజిస్ దౌత్యంవిరాద అశలు

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి రిచర్డ్ జీ కేడు లండన్‌లో మాట్లాడుతూ శ్రీ మెంజీస్ దౌత్యజైత్రయాత్రం, అంతర్జాతీయ భావప్రభావం శ్రీ నాసర్‌ను వంచగలవని, అదీ కాక శ్రీ డలెస్ ప్రతిపాదనలలో వున్న తిర్కము, వాటిని 17 రాజ్యాలు బలపరిచడము కూడా ఇందుకు ఉపోద్బలకం కాగలవని అన్నారు. లండన్ సభ అమితజయప్రదం అయిందనికూడా చెప్పారు. "ఈ సభ నిర్ణయాలు దాదాపు ఎకగ్రీవ నిర్ణయాలు కావడం గమనించదగిన విశేషం. సభాసరళి అంతా మహావిజయంగా ఫలించింది. ఈ రాజ్యాలలో అన్నీ సూయజ్ కాలువను వాడుకుంటున్నవే కదా. ఈ విషయాన్ని శ్రీ నాసర్ గమనించాలి. అందువల్ల ఇంకా సూయజ్ సమావేశంతో నిమిత్తం లేకుండానే ఈ వ్యవహారం పరిష్కారం అవుతుంది." అని శ్రీ కేడీ అన్నారు.

ఇరాక్ వంతపాట

ఇరాక్ విదేశాంగ మంత్రి డా॥ ఆలీ అర్దలాన్ కూడా ఇలాటి అభిప్రాయాలే వెల్లడించారు. ఈజిప్టు ఈ 18 రాజ్యాల ప్రతిపాదనలను తిరస్కరించదనే అనుకుంటున్నాను అన్నారు. "ఈ ప్రతిపాదనలలో ఈజిప్టుకు అభ్యంతరకరంగా వుండేది ఏదీ వారు కనిపించడం లేదు. ఇంకో సమావేశంతో నిమిత్తంలేకుండానే ఇది పూర్తి అయిపోతోంది అనుకుంటున్నాను" అన్నారు. ఈయన కూడా మెంజీస్ 'పంచరాజ్య' సంఘంలో వున్నాడు.

మాట్లాడితే తప్పేంలేదు!

పాక్ విదేశాంగ మంత్రి అమీదుల్ హక్ చౌదరీ కూడా శ్రీ నాసర్, మెంజీస్ సంఘంతో మంతనాలు జరిగిస్తాడనే అనుకుంటున్నానని, అట్లా మాట్లాడితే తప్పేంలేదని ఒక అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఫ్రెంచి హంగామా

కైరోలో వున్న ఫ్రెంచి ప్రతినిధి కార్యాలయాలు చేస్తున్న హంగామా చెప్పడానికి వీలేకుండా ఉంది. ఇవాళటికి అప్పుడే రెండోసారి ఈజిప్టులో వున్న ఫ్రెంచి స్త్రీలను పిల్లలను ఇళ్ళకు పంపించివేయవలసిందిగా హెచ్చరికలు చేశారు. ఇది అంతా ఏదో కొంప మునిగిపోయేందుకు సిద్ధంగా ఉన్నదన్న పద్ధతిలో విపరీతవ్యవహరిస్తున్నారు. ఈజిప్టునుంచి వెళ్లిపోయే ఫ్రెంచివారికి డబ్బు సహాయం కూడా చేస్తామని వీరు చెబుతున్నారు. సూయజ్ వ్యవహారంలో మొదటి నుంచియుద్ధ కాండూతిని ప్రెంచివారు ప్రదర్శిస్తున్న సంగతి పాఠకులకు విదితమైన విషయమే.

బ్రిటన్‌లో సన్నాహాలు

బ్రిటన్‌లో సూయజ్ వ్యవహారాన్ని పురస్కరించుకొని యుద్ధసన్నాహాలు యథాప్రకారంగా నడుస్తూనే ఉన్నాయి. నూడవ బ్రిటిషు పదాతిబలానికి యుద్ధంలో శిక్షణ ఇవ్వడానికి వారిని తూర్పు ఇంగ్లండునుంచి శాలిస్‌బరీ మైదానంలోకి మార్చారు. సూయజ్ ప్రాంతానికి సైన్యాన్ని కదిల్పడానికి బ్రిటిషు రేవులో యుద్ధనౌకలను సిద్ధంచేసి గూడా ఉంచుతున్నారు. బ్రిటిష్ శాంతి కొంతకు ఇది అంతా చిహ్నంగా కన్పిస్తున్నది. బ్రిటిష్ యుద్ధ కార్యాయం యీ వార్తలను గురించి మూగనోము పట్టుకుకూర్చుంది.

భారత-ఇండొనీషియా దేశాల వాణిజ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: భారత ఇండొనీషియా దేశాలమధ్య జూన్ 30 వ తేదీన అంతమైన వాణిజ్యపు ఒడంబడికను డిసెంబరు చివరివరకూ పొడిగించాలని ఉభయదేశాల ప్రతినిధులూ నిర్ణయించారని భారత వాణిజ్యశాఖ ప్రకటించింది.

యోగాసన శాలలను పరిపిగా స్థాపించాలి

ఆరోగ్యానికీ మనోవికాసానికీ మంచిదని నెహ్రూ ప్రబోధం

న్యూఢిల్లీ, ఆగస్టు 25: దేశంలో యువకులు యోగాసనాలు అలవాటుచేసుకొని దేహాన్ని, మనస్సును దార్ఢ్యపరుచుకోవాలని తాము యోగాసనాలు వేస్తూ ఉంటామని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ భారత సేవక్ సమాజం యోగారోగ్యశాఖ అధ్వర్యాన యోగాసన శిక్షకులకు పట్టాలను ఇస్తూ చెప్పారు.

ఈ పట్టాలు పుచ్చుకోక ముందు 20 మంది ఈ శిక్షకులు యోగాసనాలను ప్రదర్శించారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో 29 సంవత్సరాలనుంచీ తాను యోగాసనాలను వేస్తున్నానని, ప్రాణాయామము, శీర్షాసనము తాను రోజూ చేసేపనులలో ఒక భాగం అని ఇందువల్ల నే తన ఆరోగ్యం చాలా బాగున్నదని చెప్పారు.

దండాలు, బస్కీల పద్ధతి వ్యాయామాన్ని శ్రీ నెహ్రూ ఖండించారు. యోగాసనాలవల్ల శరీరానికి, మనస్సుకు పవిత్ర వార్యం ఇటువంటి వాటివల్ల రాదని ఖచ్చితంగా చెప్పారు.

దండాలు, బస్కీలు మొదలైన దేహవ్యాయామంవల్ల శరీరం బలపడవచ్చు. బరువు పెరగవచ్చు. కాని మనస్సు విశాలించదు! బలపడదు. మన పాఠశాలల్లోను, కళాశాలల్లోను ఈ యోగాసనాలపద్ధతిని ప్రవేశపెట్టడం నుంచివచ్చే నా అభిప్రాయం. అంతేగాక దేశంలో యోగాసన శిక్షణ కేంద్రాలను విరివిగా స్థాపించాలి. అట్లా చేస్తే ప్రజల ఆరోగ్యాన్ని బాగుచేయడానికి ఎంతో చేసినవారం అవుతాము! అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాయకత్వం

(1వ పేజీ 1వ కాలం తరువాయి)

వారూమాత్రం చేయడం జరిగింది. శ్రీ పంటిపరెడ్డి నాయకత్వాన్ని 80 మంది వరకూ బలపరుస్తున్నారని వారి సన్నిహితులు కొందరంటున్నారు. రెండవ వర్గంవారు తమకు దాదాపు నూరు వరకూ సంతకాలున్నవంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా యెవరెన్నికైనా, రెండుమూడు తిర్వాతి జరగవలసిన ఎన్నికప్రభావం ప్రస్తుతి నుంచి వివర్గంపైయిప్పుడే విపరీతంగా ఉన్నట్లు కన్పిస్తున్నది. మంత్రి వర్గం విచ్ఛిన్నం కాకుండా రక్షించుకు రావడమే ముఖ్య మంత్రికి పెద్ద సమస్యగా పరిణమిస్తుందా అని విషయజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆంధ్రలో వర్గాలతో కలువవద్దు

తిమ్మం, ఆగస్టు 25: ఆంధ్రప్రదేశ్ శాసనసభ్య కాంగ్రెసు పక్ష నాయకుని ఎన్నిక సందర్భంలో కాంగ్రెసు పక్షములోని 'ఆంధ్ర' వర్గాలతోగాని వ్యక్తులతోగాని చేతులు కలపవద్దని మంత్రి శ్రీ కుండా వెంకటరంగారెడ్డి ఇక్కడి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో హెచ్చరించారు.

"ఈ ఎన్నిక మనకు అగ్నిపరీక్షలాంటిది. దీనిపై కొందరు చాలా ఉత్సాహపడుతున్నారు; కొందరు ఖంగారుపడుతున్నారు. కాని తెలంగాణా కాంగ్రెసు సభ్యులంతా ఏకమత్యం కూర్చుకొని వ్యవహరించాలి" అని శ్రీ రంగారెడ్డి అన్నారు.

పిల్లల చలన చిత్రానికి ప్రారంభోత్సవం

తిరుపతి, ఆగస్టు 25: ఎ. వి. ఎం. వారు పిల్లలకోసం తీసిపెట్టిన ఒక హిందీ చలనచిత్రానికి ఇవాళ సాయంకాలం వారి స్టుడియోలో ప్రారంభోత్సవం జరిగింది.

సుప్రసిద్ధ మహారాష్ట్ర చలనచిత్ర నిర్మాత శ్రీ పదాశివ్, జె. రావ్ కవి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సర్వసమానతా భావం పెంపొందించడం, కొయకష్టంపట్ల గౌరవభావం కలిగించడం లక్ష్యంగా ఈ చిత్రానికి కథ రూపొందించారు. రచన దర్శకత్వం శ్రీ పి. ఎల్. సంతోషి నిర్వహిస్తారు.

విందు ఆనంతరం, ఎ. వి. ఎం అధిపతి శ్రీ మెయ్యప్ప చెట్టియార్ ప్రసంగిస్తూ చలనచిత్ర పరిశ్రమలో వారు ప్రభుత్వ ప్రమేయం లేకుండా, స్వతంత్ర స్థాయిలో బాలలకై చిత్రం నిర్మించడానికి ఇదే తొలివారి అన్నారు. ఈ తొలియత్నం ఫలప్రదమైతే, పిల్లలకై మున్ముందు నిరివిగా చిత్రాలు నిర్మించాలని తాము సంకల్పించామన్నారు.

శ్రీ పదాశివరావ్ మాట్లాడుతూ, బాల చలన చిత్రోద్యమం ద్వారా ప్రభుత్వం సాధించదలచిన లక్ష్యాలకు అనుగుణంగానే ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామన్నారు. ఇదివరకొంతసమయం వేలే అనుభవాల పాఠాలను మించనీ, నవలంబించనాటికి నిర్మాణం పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

ఈ జిప్సీను దబాయించే ఎత్తు

(1వ పేజీ 7 కాలం తరువాయి)

మైన ప్రతిపాదనలను గూడా చర్చిస్తాడా అనేది తెలియదు. ఈ సంఘానికి వున్న అధికారాలు ఎటువంటివో తెలియవు. వీరు కొయిరో పోయే పక్షంలో, అప్పటికి లండన్ సభ విఫలాలన్నీ సభా తీర్మానం ప్రకారం శ్రీ నాసర్ కు చేరుతాయి. అప్పుడు శ్రీ నాసర్ వీరిని భారత ప్రతిపాదనలు ప్రాతిపదికగా సమాలోచనలు ఆరంభిద్దామంటే వీరు ఏమిచేస్తారు? లేక ఆయన పెట్ట ప్రతిపాదనలు పెడితే ఏమి చెయ్యాలికి? ఇటువంటి ప్రశ్నలు అన్నీ వున్నాయి గనుక, ఈ సంఘం ఏమిచెయ్యాలో ఖచ్చితంగా తేల్చుకునినాగాని, లేక కొయిరోలో ఇంకా ఇటి ప్రశ్నలు ఉదయించినప్పుడు ఎట్లా వ్యవహరించాలో శ్రీ డలెస్ తీర్మానాన్ని బలపరిచిన 17 రాజ్యాలను తిమ్మ ఆజ్ఞాపించవలసిందిగా కోరడం గాని జరగవచ్చునని గూడా అనుకుంటున్నారు.

ఇక్కడ వీటిపై ఆలోచనలు జరుగుతున్నాయి. కాని ఇదిమిద్దంగా నిర్ణయం మాత్రం ఏమీ జరిగినట్లు కన్పించడం లేదు. కాగా ఈ ఆలోచనలు జరుగుతున్నప్పుడే, ఈ 17 రాజ్యాల మధ్య పైన పేర్కొన్న అభిప్రాయ భేదాలు పుటుకు వచ్చినట్లు తెలుస్తున్నది. అభిజ్ఞులైనవారు, ఈ అభిప్రాయ భేదాలు, లండన్ సభలో అధిక సంఖ్యాకులకు, అల్ప సంఖ్యాకులకు, మధ్య నిర్వర్తి అభిప్రాయ భేదాలకు దీటుగా వున్నాయని అంటున్నారు

గంగా యమునా బ్రహ్మపుత్ర పొంగు

ఢిల్లీ, ఆగస్టు 25: బ్రహ్మపుత్రా నదిలో బుఘరీ వద్ద గత 24 గంటలలోను 7 అంగుళాలు పెరిగింది. ఈ మధ్యాహ్నం 341.1 అడుగులుగా వరద ప్రమాణం వుంది. ఇది నిరుటివరద ప్రమాణం కన్నా 8 అంగుళాలు మాత్రమే తక్కువ.

యమునలో గూడా వరద ప్రమాణం ప్రమాదంగా పరిణమిస్తున్నది. రాత్రి ఇది సముద్ర మట్టానికి 671.1 అడుగులుగా వుంది. ఇవ్వాళ్లి ఉదయం 672 దాకపోవచ్చునని భయపడుతున్నారు.

గంగా, రామగంగా, బురిగంగా, కాళీ మహాతుగా పొంగు చూపాయి. గంగానది నీటిమట్టం 19 తేదీనుంచి పెరుగుతూ వుంది. ఇప్పుడు ప్రమాదం మట్టాన్ని మించి 2 అంగుళాలదాకా వెళ్లింది. ఇందువల్ల ఫరూకాబాద్ జిల్లాలో అనేక తాలూకాలు, తమ నీళ్లు దెబ్బతిని పోతున్నాయి.

బీహారులో కోసీనది నీటిమట్టం నిన్నటికంటె ఇవ్వాళ మరీ అధికం అయింది. బుహీగండికి గూడా పొంగింది. గండక పొంగువల్ల బీహారులో ముజఫర్‌పూరు జిల్లాలో పంటలు అవ్విదెబ్బతింటున్నాయి. కోసీ వరదలవల్ల దెబ్బలేకుండా తగు జాగ్రత్తలు పడాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

జరిగిన 6 ఏండ్లలోను వరదలవల్ల పశునష్టం, జననష్టాన్ని బరిలిపేసి, పంటలకు, ఆస్తులకు వచ్చిన నష్టాన్ని లెక్కకట్టగా, ఆ నష్టం 287 కోట్లదాకా తేలిందని కేంద్రజల విద్యుత్ సంఘం అధ్యక్షులు శ్రీ కన్వార్ సెన్ నేడు రేడియో ప్రసంగంలో వ్యక్తంచేశారు.

1955 లో ఈ వరదలవల్ల 36 వేల చ॥ మైళ్ళ ప్రాంతంలో దేశంలో నానా నష్టం జరిగి పోయింది. అంటే పంజాబు రాష్ట్రం వైశాల్యం! గల పొలము ఈ వరదలు దెబ్బ తీశాయి. ఇందువల్ల 2 కోట్ల 80 లక్షల మంది జనం నానా అగచాట్లు పడ్డారు. వెయ్యిమంది చనిపోయారు. ఈ నష్టంగాక 26 కోట్ల ఈ రూపాయల విలువగల ఇళ్లు పడిపోయాయి. 31 వేల పశువులు చచ్చింది, అనిగూడా ఆయన చెప్పారు.

ఈ సంవత్సరంలో ఎంత నష్టమో ఇంకా తేలలేదుగాని, అందిన లెక్కల ప్రకారం 3 కోట్ల రూపాయల దాకా వున్నట్లు తెలుస్తున్నది.

ఈనష్టాలు గనుక లేకపోతే మన జాతీయ ఆదాయం మరో 100 కోట్ల పెరిగి వుండేదని ఈ పై లెక్కలవల్ల తెలుస్తున్నది. 1955 లో వరద బాధా నివారణార్థమయిన ఖర్చులతో సహా, నష్టం 107 కోట్ల రూపాయలుగా వుండగా, పాలకుడు సగటున 50 కోట్ల రూపాయల చొప్పున మన ఆదాయం ఈ వరదలవల్ల నష్టమౌతున్నదని తేలుతున్నది.

బుద్ధి వికాసం ఇచ్చే చదువు కావాలి

విద్యావేత్తలకు శ్రీ ఛేజర్ అభ్యర్థన

కోయంబత్తూరు, ఆగస్టు 26: బిడ్డలకు బుద్ధి వికాసం ఇచ్చే చదువును నేర్పడానికి గల అవకాశాలను పరిశీలించాలని దక్షిణరాష్ట్రాల విద్యావేత్తల మహాసభలో శ్రీ ఛేజర్ కోరారు.

ఆంధ్ర, హైదరాబాదు, మద్రాసు, మైసూరు, తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రాల విద్యావేత్తల ప్రథమ సమావేశం ఇక్కడి రామకృష్ణ సమితి విద్యాలయ ఆవరణలో నిన్న జరిగింది. మద్రాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ అధ్యక్షతన వహించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. గోవిందరాజులు మహాసభను ప్రారంభించారు.

ఈ సమావేశానికి శ్రీ ఛేజర్ హాజరు కావడంవల్ల ఆయన ప్రసంగాన్ని ప్రాతిపదిక విద్య సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీమన్నారాయణ్ చదివారు.

శ్రీ ఛేజర్ ఇలా అన్నారు: "స్వలాభపరులు కొంతమంది పిల్లలను బడులనుంచి బయటకు తీసికొని వచ్చు, సమ్మెలు, అల్లర్లు చేయిస్తున్నారు. ఇందువల్ల అధికారులు కఠిన చర్యలను తీసికోవలసి వస్తోంది. ఇందువల్ల అనేక ప్రమాదాలు కలుగుతాయి. ఈ ప్రమాదాలు అల్లరిచేసే వారికి కాలవసిన తిండి అన్న మాట, తిరిగి మామూలు చక్రం తయారు కొస్తుంది. అందువల్ల పిల్లలలోని సామర్థ్యాలను, వ్యక్తిత్వాన్ని గ్రహించే విద్య నేర్పాలి. ప్రజాస్వామ్య విధానాలను ఎల్లప్పుడూ కాపాడుకోవాలి. ఒకరి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల్లో మరొకరు జోక్యం చేసికోవడం ప్రజాస్వామ్య విరుద్ధం. ఈ విషయాన్ని పిల్లలు గుర్తించేటట్టు చేయాలి. భారతదేశ ఐక్యతి మరో ముఖ్యవిషయం. పిల్లలకు చిన్న తనంనుంచీ ఈ భావాన్ని పెంపొందించాలి. సంకుచితభావం పాపమన్న భావం చిన్నతనంనుంచీ కలగాలి."

"ప్రస్తుతం అమలులోఉన్న విద్యలో అనేకలోపాలున్నాయనడంలో విభేదం ఏమీ లేదు. ప్రణాళికా సంఘమూ, ప్రాతిపదిక విద్యాసంఘమూ కొన్ని సిఫార్సులు చేశాయి. విద్యారంగంలో అనుభవమూ, ఆసక్తికలవారంతా వీటిని పరిశీలించాలి. ఈ సిఫార్సులలో ఒకదానికొకటి సంబంధంలేదని కొంతమంది విమర్శించారు. విద్యారంగంలో ముఖ్యంగా కావలసిన విశ్వాసం లేకపోయినందువల్లనే ఇన్ని చిక్కులు వస్తున్నాయని కొంతమంది అంటున్నారు. ఒక విద్యావిధానంలో నమ్మకం లేకుండా, దానికి న్యాయం కలుగచేయడం సాధ్యం కాదు. ఈ విశ్వాసం అన్నది ప్రాథమిక దశనుంచీ కలిగించకపోతే, పెద్దవారయ్యాక కల్పించడం సాధ్యంకాదు. మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. నూతన విద్యావిధానాన్ని తగినంతగా ఎవ్వరూ గుర్తించలేదు. ఇందువల్ల ఏ విధానంలో విద్య నేర్చుకున్నా ఫలితం ఒక్కటే అయ్యింది. కూలీలు పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ చదువుకొన్నవారు, బయటకు వచ్చాక తాము ఎందుకు పనికి వచ్చేది విద్యార్థులకు తెలియదు. కొత్త పద్ధతిలో-ప్రాతిపదిక విద్యనేర్చుకొన్నవారు సంఘాన్ని సగం వరకూ శంకిస్తూ, సగం వరకూ తమ పరిస్థితిని అవగాహన చేసికో గలుగుతున్నారు. ఇందువల్ల పిల్లలకు బుద్ధివికాసం కలిగించే చదువు నేర్పడానికి గల అవకాశాలను పరిశీలించాలి."

పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. యస్. అవినాశలింగం చెట్టియార్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్, ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, హైదరాబాదు విద్యాశాఖా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే, దక్షిణ రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు సభకు హాజరయ్యారు. ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది. ఇలాంటి సమావేశం జరగడం ఇదే ప్రథమం.

నూతన సాంఘిక వ్యవస్థలో తమ బాధ్యతలను నెరవేర్చడానికి, ఉపాధ్యాయులకు ఉద్యోగంలో అనేక చక్కటి పాయలు కావాలనీ, వీటిని ఈ సమావేశం చర్చించాలనీ శ్రీ గోవిందరాజులు అన్నారు.

హైదరాబాదులో జిల్లాకు ఒకటి వంతున 18 ప్రభుత్వ పాఠశాలలను సర్వార్థ పాఠశాలలుగా మార్చామనీ 11 బాలుర గ్రామాలు ఉన్నతి పాఠశాలలను, 9 బాలికా పాఠశాలను కూడా సర్వార్థ ఉన్నతిపాఠశాలలుగా మార్చారనీ, విద్యారంగంలో రాష్ట్రానికి ద్వితీయ ప్రణాళికలో 43 కోట్ల రూపాయలు కేటాయించారనీ ఆయన తెలిపారు. ఈ ద్వితీయ ప్రణాళిక కాలంలో 875 సకలార్థ పాఠశాలలను 500 సకలార ఉన్నతి పాఠశాలలు ఏర్పడగలవని కూడా ఆయన అన్నారు.

ఆహారధాన్యాల దిగుమతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ఈ మాసంలో విదేశాలనుంచి మొత్తం 1,42,860 టన్నుల బియ్యం, గోధుమలూ దిగుమతి అయ్యాయి. వీటిలో 49,615 టన్నుల గోధుమలు అమెరికానుండీ, 68,170 టన్నులు అమెరికానుండీ వచ్చాయి.

గత మాసంనుంచీ ఇంతవరకూ బర్మానుండి 25,095 టన్నుల బియ్యం దిగుమతి అయ్యాయి.

రు 250 కి తక్కువ కాకుండా ఇవ్వాలి

పట్నంలో కుళాయిలు కావాలంటే

కర్నూలు, ఆగస్టు 26: కుళాయిలద్వారా మంచినీరు సరఫరా కావాలని కోరే ఇళ్ళ యజమానులు రు 250 కు తక్కువ కాకుండా పెట్టుబడి ఖర్చుక్రింద పురపాలక సంఘాలకు యివ్వాలి. ఆ మొత్తానికి తక్కువ పుచ్చుకోవద్దని పురపాలక సంఘాలను ప్రభుత్వం కోరింది.

పెట్టుబడి ఖర్చుకు యజమాని లిచ్చే మొత్తానికి సంబంధం లేకున్నా, లేదా ఆ విరాళం తిక్కువయినా స్వీకరించవలసిన అవసరం లేదని స్పష్టంచేసింది.

పట్టణాలకు నీటి సరఫరా పథకాల క్రింద అయ్యే ఖర్చు మొత్తాలను ప్రజల నుంచి రాబట్టేందుకు యీ విధంగా ప్రభుత్వం నిర్ణయించింది. [స్వ. వి]

రాజకీయాలకు దూరంగా ఉండండి

అహమ్మదాబాదు, ఆగస్టు 25: రాజకీయాలకు దూరంగా ఉండి, చదువుకూ, దేశపునర్నిర్మాణానికీ కాలాన్ని వినియోగించవలసిని హరిజన ఆశ్రమంలో యువకమహాసభను ప్రారంభిస్తూ రైల్వే శాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విద్యార్థులకు సలహా ఇచ్చారు. ఆయన ఇలా అన్నారు. "దేశంలో ఒక బలవత్తర రాజకీయతరంగం బయలుదేరింది. మన రాజకీయాలవల్ల మనకు సౌఖ్యం, అభివృద్ధి కలగవు. పైగా, దేశాభివృద్ధికి రాజకీయాలు విఘాతం కలుగచేస్తాయని కూడా బుజువైంది. విద్యార్థులు జాతిమతివివక్షత లేకుండా దేశ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనాలి."

దేశంలో కొన్నిప్రాంతాలలో చెలరేగిన అల్లర్లను ప్రస్తావించి శ్రీ శాస్త్రి ఇలా అన్నారు. "ఒక విశాలదేశాన్ని పునర్నిర్మించడమంటే, మామూలువ్యవహారంకాదు. ప్రభుత్వమూ, పార్లమెంటూ తీసికొన్న నిర్ణయాలను కొంతమంది అంగీకరించకపోవచ్చు. కాని ఈ నిర్ణయాలను మార్చాలని, వారు హింసాత్మక కార్యక్రమాలకు పూనుకోకూడదు. ప్రజాస్వామ్యపద్ధతుల్లో వీటిని మార్చుకు వేటట్లు చేయడానికి ప్రతివారికీ హక్కు ఉంది. బహిరంగసభలు, నివేదికలు, తీర్మానాలు మొదలైనవాటిద్వారా తమ అభిప్రాయాలను చెప్పడం చిత్తగించి, తగిన మార్పులను చేయించవచ్చు."

జాతిమత వివక్షతలేని సంఘాన్ని రూపొందించడంలో విద్యార్థులు తోడ్పడాలని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తిచేశారు.

తిర్వాత అలహాబాదు విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ హాలుకు శ్రీ శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ హాలు నిర్మాణానికి 15 వేల రూపాయలు ఖర్చుఅయ్యాయి.

చిన్న నదులకు వంతెనలు

యలమంచిలి తాలూకా రైతుల సహకారం

యలమంచిలి, ఆగస్టు 26: శారదా నది, మూలగడ్డలకు వంతెనలు అనువైన చ



ఇంటూరు గ్రామంలో కుసుమ త్రివేదీ ప్రచారకేంద్రాన్ని గవర్నరు త్రివేదీ ప్రారంభించారు. ఈ సందర్భంలో శ్రీయుతులు కె. సత్యనారాయణ, రెడ్డిబత్తుల రామిరెడ్డి, కొడాలి దామోదరయ్య. అవుల గోపాలకృష్ణమూర్తి, కొట్రగడ్డ విశ్వనాథం, కలూరి కృష్ణమూర్తి, కొసరవేని అంకినీడు, భగవాన్‌దాసు ప్రభృతులు హాజరయ్యారు.

కైలాలి తాలూకా ఇంటూరుగ్రామంలో కుసుమ త్రివేదీ ప్రచారకేంద్రం ప్రారంభించిన సందర్భంలో ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదీ చిత్రపటమును ఆవిష్కరిస్తున్నారు శ్రీ కైలాలి గోలి శేషయ్య ప్రాసి, గవర్నరుకు బహూకరించారు.

విద్యార్థులసమస్యల్లో రాజకీయవాదుల జోక్యం రాకుండా కట్టుదిట్టంచేయాలి

పూర్వగత బాధ్యతల సక్రమ నిర్వహణ జరిగితేనే క్రమశిక్షణ సాధ్యమని శ్రీ మహాజన్ హితవు

ఢిల్లీ, ఆగస్టు 26: "విద్యార్థుల సంరక్షకులు, విద్యాసంస్థల అధికారులు, అధికారంలోవున్న ప్రభుత్వం తప్పనిసరే యితర సంస్థా-అది రాజకీయ సంస్థగానీ, మరొక సంస్థగానీ విద్యార్థుల సమస్యలలో జోక్యం కలిగించుకోకుండా కట్టుదిట్టం చేయాలి. ప్రముఖ రాజకీయపక్షాల నాయకులు సమావేశమై, విద్యార్థి లోకాన్ని 'రక్షణప్రాంతం'గా పరిగణించి, అందులోకి అడుగుపెట్టరాదని వాగ్దానం చేయాలి. రాజకీయపక్షాల మధ్యగల విభేదాలు విద్యార్థుల ఐకమత్యానికి భంగం కలిగించరాదు. అలాటి వాగ్దానం వున్నదని ప్రజలకు, విద్యార్థులకూ బాగా తెలియపరచి, ఏపక్క వర్గం మరొక వర్గానికి వ్యతిరేకంగా విద్యార్థులను బలపరచదని స్పష్టంచేయాలి." అని ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ జి. యస్. మహాజన్ అన్నారు.

ఆకాశవాణిలో ఈసమస్యపై మాట్లాడుతూ శ్రీ మహాజన్ ఇలా వివరించారు: విద్యార్థుల కోర్కెలపట్ల అధికారులు ప్రదర్శించే వైఖరి విద్యార్థులు క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించడానికి ఎక్కువ కారణమౌతున్నది. విద్యార్థులు తమ కోర్కెలను పైవారికి చెప్పుకునే హక్కు లేదని ఎవరూ అనరనుకుంటున్నాను. విద్యార్థులు నివేదించే ప్రతి విజ్ఞప్తిని అవసరమైన ఉన్నతస్థాయిలో ఆలస్యంకాకుండా పరిశీలించాలి. అనుకున్న వ్యవధిలో పూర్తిగా నిర్ణయాలను పృష్ఠంగా ప్రకటించి, వాటిని అమలు జరపాలి. ఆలస్యం వుండకూడదు. ఏదైనాంతిమరూపు ఆవిర్భవించిన తరువాత విజ్ఞప్తిమీద నిర్ణయం చేసిన వారికి దాని వివరించాలి. తిరుగుగా ఒక అధ్యాపకుని మీదనగాని, ఒక ఉద్యోగి మీదనగాని ఫిర్యాదులుచేస్తూ ఉంటారు. అందులో తప్పేమీలేదు. అయితే అలాటి ఫిర్యాదుని సదుద్దేశ్యం పరచాలి. ఫిర్యాదులను విచారించే టప్పుడు ఈ క్రింది విషయాలను స్పష్టం [illegible] ఫిర్యాదు అయితే ఫిర్యాదు [illegible] ఆ వ్యక్తికి సంజా[illegible] అవకాశం [illegible] విచారణ న్యాయం[illegible] జరుగాలి. ఆ వ్యక్తి [illegible] నిర్ణయమయితే, ఆయనపై [illegible] వ్యక్తిగతాన్ని, దాని [illegible] నిర్వహణలు [illegible] విద్యార్థి సంఘాల జమా ఖర్చులు క్రమం తప్పకుండా స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థతో తనిఖీ చేయాలి.

విద్యార్థి సంఘం కార్యక్రమాన్ని ఆ విద్యా సంస్థ అధిపతికి ముందుగా తెలియజేయాలి. అరమరికలు లేకుండా విద్యార్థుల స్వాతంత్ర్యాన్ని మనం పరిగణిస్తున్నామని వారికి విశ్వాసం ఏర్పడితే, పై పరతులను వారంతట వారే పాటిస్తారనుకుంటాను.

క్రమశిక్షణ అనేది విద్యార్థులకు సమస్యలన్నిటి ఆలవరచడానికి జరిగే కృషిపైన ఆధారపడి ఉంటుంది. తల్లిదండ్రులు మతపరమైన విషయంలో, నైతిక సూత్రాల విషయంలో యిచ్చే శిక్షణపలనే పిల్లలం అలవడుతుంది. ఒకవేళ తల్లితండ్రులు ఆ విషయంలో, ఏదైనా లోపంచేస్తే, అధ్యాపకులు ఆ కొరతను తీర్చాలి. అంటే విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించడం, విశాల హృదయాన్ని అలవరచడం, నైతిక శక్తిని కలిగించడంతో సరిపోదు. ఇందుకు సరైన అధ్యాపకులు కావాలి. విద్యార్థులయందు ప్రేమగల అధ్యాపకులు కావాలి. పరీక్షలలో నూటికి ఎక్కువమంది ఉత్తీర్ణులు కావడం పైన అధ్యాపకుడు బోధించే విషయాల సంఖ్య పైన అధ్యాపకుని ప్రయోజకత్వం ఆధారపడలేదు. అని కొంతవరకూ ముఖ్యమే అయినా, అధ్యాపకుని నిజయం తన శిష్యుల సక్రమప్రగతిపై ఆధారపడి వుంటుంది.

ఈ విషయాలన్నీ పాఠ్యగ్రంథాలలో లభించవు. మన సాహిత్య, చారిత్రక గ్రంథాలలోని పసిడితునకలను అధ్యాపకుడు సేకరించి, విద్యార్థులకు బోధించాలి.

విద్వద్గోష్ఠులు

తీరిక సమయాలలో, విద్వద్గోష్ఠులను ఏర్పాటుచేసి, మహత్తర విషయాలను చర్చకు పెట్టి, విద్యార్థులలో విజ్ఞానతృష్ణను పెంపొందించాలి. ఈ సందర్భంలో అధ్యాపకులకు విషయ నిర్ణయంలో శిక్షణ యివ్వాలి.

మరొక కారణం

విద్యావిధానాన్ని గురించి కొన్ని పథకాలలోను, విశ్వవిద్యాలయాల సమావేశాలలోను చర్చించబడుతున్నది. విద్యార్థుల సమావేశాలలో విద్యావిధానాన్ని విమర్శించడంవల్ల అంతులేని చెడుపు కలుగుతున్నది. విద్యావేత్తలు విద్యావిధానాన్ని మూలదృష్టితో చూడాలి విద్యార్థులు అలాటి దృక్పథాన్ని కలిగివుండకూడదు. ఒక ప్రధానోపాధ్యాయుడు తన విద్యార్థులందరూ గెండవ తరగతిలో ఉత్తీర్ణులు కావాలని భావించడంలో తప్పులేదు. అయితే విద్యార్థి మాత్రం, వ్యక్తిగతంగా తాను కనీసం గెండవ తరగతిలోనైనా ఉత్తీర్ణుడవుతానని దృఢనిశ్చయంతో పాటుపడాలి. ప్రతి విద్యార్థి యీవిధంగా అనుకోవాలి "నాకుగల వ్యవధి చాలపరిమితం. విద్యావిధానంతో నాకు నిమిత్తంలేదు. నా పాఠాలను నేను బాగా చదివి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. అప్పుడు నేను ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణుడను కాగలను." సహనశక్తి లేని మన నిమర్శకులు విద్యార్థుల సమావేశాలలో మన విద్యావిధానాన్ని తూర్పారపడుతున్నారు. తత్ఫలితంగా విద్యార్థులకు విద్యావిధానంపట్ల విరక్తభావం ఎక్కువవుతున్నది. విశ్వాసం లోపిస్తే అశాంతి తప్పదు.

ప్రస్తుత కర్తవ్యం

విశ్వవిద్యాలయాలు నాలుగు మూలస్థంభాలమీద నిలబడి వున్నాయి:—ప్రభుత్వం, ప్రజలు, అధ్యాపకులు, విద్యార్థులు. పై నాలుగువర్గాలు నిర్వహించవలసిన బాధ్యతలు స్పష్టం

ప్రభుత్వం విద్యాబోధనకు, పరిశోధనలకు విరివిగా ధనసహాయం చేసి, విద్యా విషయంలో విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్యాన్ని గౌరవించాలి.

విశ్వవిద్యాలయాల నైతిక స్థాయికాని, విద్యాప్రమాణాలకు గానీ భంగం కలిగేటట్లు ప్రజలు విశ్వవిద్యాలయాల మీద పత్తిడి తీసుకు రాకూడదు.

విద్యార్థులకు క్రమశిక్షణను, పరీక్షలాన్ని అలవరచడమే తమ పవిత్ర ధర్మమని అధ్యాపకులు భావించాలి.

విద్యార్థులు అమూల్యమైనటువంటి తమ కాలాన్ని వృథాగా పోనిస్తే తమ జీవితాలు వ్యర్థమవుతాయని గ్రహించి, నిరర్థకమైన పనులు చేయకుండా వుండాలి. ఈ పై సూత్రాలను విధిగా పాటించాలి.

పైన పేర్కొన్న 4 వర్గాలలోను ప్రతి ఒక్క వర్గంలో విపర్యయాలు, మిగతా 3 వర్గాలకే బాధ్యతలు న్నాయనీ, తమకు హక్కులు మాత్రం వున్నాయని భావిస్తున్నారు. మిగతా వారు వారి బాధ్యతలను నెరవేర్చడం లేదనే నెపంతో, తాము తమ బాధ్యతల విషయంలో నిర్లక్ష్యంగా వుంటున్నారు. వ్యక్తిగత బాధ్యతల సక్రమ నిర్వహణ ఒక్క విద్యారంగంలోనే గాక, అన్ని రంగాలలోను అశాంతిని తొలగించగలదు.

హిందీ బోధనాకాలం

పెంచాలని ప్రభుత్వ ఆలోచన

కర్నూలు, ఆగస్టు 25: ఉన్నత పాఠశాలలో హిందీ పీరియడును 2 నుంచి నాలుగుకు పెంచేవిషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని స్థానిక సంస్థల పరిపాలనామంత్రి డా॥ ఎ. వి. నాగేశ్వరరావు చెప్పారు.

శ్రీ నాగేశ్వరరావు గత బుధవారము శ్రీ నందూరి కోటిలింగాచార్యులు తెనాలికు బదిలీఅయిన సందర్భంలో జరిగిన వీడ్కోలుసభ ప్రారంభిస్తూ, పై విషయం వెలియజేశారు. సభకు శ్రీ ఆర్. ఎస్. దొర అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి జిల్లాలోనూ, మూడు నాలుగు భాషలు అవసరమవుతున్నాయి. అలాగే మన దేశంలోకూడా ప్రాంతీయ భాష, ఇంగ్లీషు, సంస్కృతులను నేర్చుకొనడం అవసరమున్నారు.

శ్రీ శేర్ల బ్రహ్మయ్య, శ్రీమతి టి. పద్మావతి, శ్రీ టి. వి. గోపాలన్, ఎన్. వెంకటరామారావు, ఆచార్యుల వారి సేవను ప్రశంసించారు. శ్రీ పొగాపెంకోబారావు యీ హిందీ విద్యార్థులన్ని, ఆచార్యులవారు బదిలీఅయి వెళ్లిన, ఇబ్బందులేకుండా నిర్వహించడానికి [illegible] ఏర్పాటుచేయవలసిందిగా శ్రీ ఎ. ఎస్. కృష్ణ మనవాలర్పించారు.

"కులపతి" బిరుదు ప్రదానం

శ్రీ తాతాచారికి సన్మానం

"కుంభకోణం, ఆగస్టు 23: శ్రీ వేదాంతి దేశిక సంప్రదాయ సభ అధ్యక్షులు శ్రీమాన్ డి. టి. తాతాచారియార్‌కు సన్మానం జరిగింది. వారు బృందావనంలోని శ్రీవైష్ణవ వేదాంతి విశ్వవిద్యాలయంలో శ్రీ రామానుజ మీమాంసాచార్యులుగా నియమితులైనందుకు మాట్లాడుతూ పలువురు ప్రసంగించారు. వారి ప్రతిభా సంపత్తిని కొనియాడారు. సభ తరఫున వారికి "కులపతి" బిరుదునిచ్చి సత్కరించారు. శ్రీ జి. శేషాచారియార్ పిల్లలకు కొంత స్తోత్రపాఠం తెప్పతున్నందుకు వారిని అభినందించారు. వారికి కూడా బిరుదు నిచ్చి గౌరవించారు.

శ్రీ తాతాచారి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్లడించారు. శ్రీ ఎం. వెంకటకృష్ణమాచారియార్ వందనమర్పించారు.

* * *

దేవస్థానంలో ఉద్యోగం నుంచి విరమించిన సందర్భంలో శ్రీ టి. వేదాంతాచారియార్‌ను శ్రీ వేదాంతి దేశిక సంప్రదాయ సభ సన్మానించింది.

గాంధీ స్మారక గ్రంథాలయం

వార్షికోత్సవ సభలో ప్రసంగాలు

నిడదవోలు, ఆగస్టు 20: శ్రీ గాంధీస్మారక గ్రంథాలయ సప్తమ వార్షికోత్సవం నిన్న శ్రీ ముకుందదాస్ మోహన్‌లాల్ మలానీ అధ్యక్షతన జరిగింది. శ్రీ పి. లింగయ్య ప్రసంగించారు.

శ్రీ ఎ. రంగపొండు మాట్లాడుతూ గ్రంథాలయాలు సారస్వతి వ్యాప్తికి తోడ్పడాలిగాని అంతరించిపోకకలోలాలు నెలకొనడానికి కారణం కారాదన్నారు. నగరంలో గ్రంథాలయాలన్నీ కలిసి ఏడాది కొకసారి పండితి సభ జరిపించాలని కోరారు. శ్రీ పల్లా దుర్గయ్య, శ్రీ పి. నారాయణరెడ్డి తమ గేయాలు చదివారు.

అధ్యక్షులు మాడాడుతు శ్రీ రంగపొండు సలహాను పాటించాలని చెప్పారు. పంచార గ్రంథాలయాలు నెలకొల్పాలన్నారు. శ్రీ ప్రసన్న గోపాల్ వందనమర్పించారు.

శ్రీకాకుళంజిల్లా గిరిజనుల అభ్యర్థన

కొత్తూరు, ఆగస్టు 28: ఈ జిల్లా గిరిజన సేవక సంఘ కార్యకర్తల క్రిందటి వారం యిక్కడ శ్రీ బి. ఎం. రెడ్డి అధ్యక్షతన సమావేశమై అటవీప్రాంతంలో కుటీరపరిశ్రమ పద్ధతిపై తేనె పరిశ్రమ ప్రణాళిక అమలుపర్చి, గిరిజనులకు ఉపాధి సౌకర్యం కల్పించాలని యిందుకు అవసరమైన ఉద్యోగులకు తగు శిక్షణ యివ్వడానికి కురుపాంలో శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రభుత్వాన్ని అర్థించారు. రిజర్వ్ అడవి మూలలలో మరిజ్వ చేయాని అటవులలోను, వంట చెరకు, పశుగ్రాసం తదితర ఫలహాయలను, నేలం వేసి సుశిక్షార్థులకు యివ్వకుండా, గిరిజన సహకార సంఘాలకు, లేదా వజరాలా పద్ధతిన, స్థానిక గిరిజనులకు, కుల పెద్దలకు, యివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

గుడ్లవల్లేరు ఎంటెంట సంఘ ద్వితీయ వార్షిక సమావేశం విజయవాడలో జరిగింది. శ్రీ ఉపద్రష్ట అధ్యక్షతన వహించారు.



అవంతిపురం హిందీ ప్రేమిమండలి, విశారద విద్యాలయాల వార్షికోత్సవం ఈ నెల 19వ డాక్టర్ నాగేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. సభ ఉపాధ్యక్షులు శ్రీ కలూరు సుబ్బారావు సభను ప్రారంభించారు. కుడివైపు కుడివైపు చివర కూర్చున్నవారు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ అప్పన్నశాస్త్రి, ప్రేమిమండలి కార్యదర్శి శ్రీ డి. శేషాచార్యులు. శ్రీ సుబ్బారావుకు ఎడమప్రక్క గాఉన్నవారు శ్రీ ఉన్నత రాజగోపాలకృష్ణయ్య.



స్థానిక వ్యవసాయపరిపాలనశాఖామంత్రి డాక్టర్ నాగేశ్వరరావును ఈ నెల 19వ తేదీన అవంతిపురం పురప్రజలు సన్మానించింది. ఈ సమావేశంలో శాసనసభ్యులు ఉపసభాపతి శ్రీ కిల్లారు సుబ్బారావు, పురప్రముఖులు శ్రీ మేడా సుబ్బయ్యశెట్టి, ఉపాధ్యక్షులు శ్రీ పరిపూర్ణదాసు, శ్రీ పల్లాపి రామాచార్యులు





Printed and Published by Raghavaraja Rao Estates (private) Ltd., by G. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.